హైదరాబాదు ఎడిషన్ HYDERABAD EDITION

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం * హైదరాబాదు బుధవారం 31-12-1975

THE ANDHRA PATRIKA Regd. H HD-231

సంపుటం: 62 సంచిక: 266 పుటలు: 6 వెల: 25 పైసలు

304313

దైవపూజ ఫలితం

దైవారాధన రహస్యాలు తెలుసుకోకుండా ఒకర్నిచూచి చూచారు చేసే ఫలపుష్ప ధూపదీప పూజలు జీవిత మంతా చేసినా ఫలితం లేకపోగా మానిన రోడన కీడు కలుగుతుంది. శతకాలంలో దైవాన్ని పొందిన 59 మహనీయులు వారిప్రియ శిష్యులకు చెప్పిన అనేక దివ్యదైవారాధన రహస్యాలు "దైవదర్శిని" పుస్తకంలో ఉన్నాయి. అవి తెలుసుకొని మీజీవితం ధన్యం అవుతుంది. భక్తికి తగ్గ ఫలితాలతో మీజీవితం ముక్తి పొందండి.
ధర రూ. 10. తోడుఖర్చులు రూ. 2. అదనం.
దేశసేవ, ఏలూరు-2 ఆంధ్రజ్యోతి మీకోసం పుస్తకం వచ్చును.

అందమైన వజ్రములు
ద్వి గుణీకృతమైన ఆనంద మిచ్చే బహుమతి...,
అది మంచిదై వుండాలి
పైగా మీచే యివ్వబడింది
శ్రేష్ఠమైన వజ్రములకు పేరు పొందిన
బా షాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రటన్ బజారు, మద్రాస్-3.

బొగ్గు గనిలో చిక్కుబడినవారు ఎవరూ బతికి బయటపడే ఆశ లేదు

న్యూఢిల్లీ, డిసెంబరు 31 : చస్నలా బొగ్గు గనిలో చిక్కుబడిపోయిన 372 మందిలో ఎవరూ బతికి బయటపడే ఆశ లేదని కేంద్రప్రభుత్వ బొగ్గు శాఖ కార్యదర్శి శ్రీ కె. ఎస్. ఆర్. చారి తెలిపారు.

శ్రీ చారి ప్రమాద స్థలం సీక్షించి నిన్నటి ఇక్కడికి తిరిగివచ్చారు. గనిలో నీటి ఒత్తిడి అత్యధికంగా వున్నందున గాలి వుందే లావు లేదనీ కనుక ఎవరూ బతికి బయటపడే అవకాశం లేదని తమ అభిప్రాయమనీ ఆయన అన్నారు. ఆ గనిలో చేరిన నీటిని బయటికి తోడటానికి 15 రోజులు పడుతుంది. అయితే అప్పుడు అక్కడ అన్ని ప్రమాదం సంభవించే ప్రమాదం వుంది. కాని దానిని నివారించేందుకు తగు జాగ్రత్త తీసుకోబడుతుంది. 5 పెద్ద శక్తివంతమైన పంపులు ఇప్పుడు నీటిని బయటికి తోడుతున్నాయి. ఈ ప్రమాదం ఎట్లా సంభవించిందీ ఎవరికీ అంతుబట్టటం లేదు. ఉప్పటి స్థాయి సంఘం పరిశీలనానంతరమే అది తెలియగలదు. అని ఆయన అన్నారు.

ఇది ఇట్లా వుండగా అమెరికా రెండు శక్తివంతమైన పంపులను విమానంలో పంపుతోంది. అవి గురువారం చేరగలవు. సోవియట్ యూనియన్, పోలాండ్, ఫ్రాన్సు కూడా నీటి తోడివేతకు, సిల్లైతే చిక్కుబడిన వారిని రక్షించేందుకు సకల సహాయం చేయటానికి ముందుకు వచ్చాయి.

ఉక్కుశాఖ కార్యదర్శి శ్రీ వాడాడ్‌ఖాన్ ఇనుము ఉక్కు కంపెనీ నిర్వాహకాధికారి నీటి తోడివేతను అజమాయిషి చేసేందుకు చస్‌నలా వెళ్ళారు.

ఇప్పటి ప్రమాదంలో పెద్దదిగిన పెద్ద ప్రమాదం లోగడ 1965 లో జరిగింది. బీహారులోని హజారీబాగ్ జిల్లా దోరోలో అప్పుడు 258 మంది గనిలో చేలుడు సంభవించి ప్రాణాలు కోల్పోయారని శ్రీ చారి అన్నారు.

ఇప్పటి ప్రమాదంలో చిక్కుకొని వున్న వారి కుటుంబాలకు ఇతరంగా భద్రత అట్లా వుండగా కార్మికుల పరిహారంగా రు.10,000 ముట్టవలసి వుంది.

పదిలక్షల గాలన్ల నీరు తోడివేత

ప్రమాదం సంభవించిన శనివారం నుంచీ సోమవారం సాయంత్రం వరకూ పది లక్షల గాలన్ల నీరు చస్‌నలా నుంచి బయటకు తోడి వేయబడినట్టు బీహార్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ భవన్‌సింగ్ తెలిపారు.

నిమిషానికి 500 గాలన్ల నీటిని తోడి వేయుగల రెండు సింపు పంపులను మంగళవారం నాడు నాగపూరు నుంచి విమాన దళ విమానాలలో చస్‌నలకు సంపారు.

ప్రధాని హామీ

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న కె. ఎం. నగర్‌లో కాంగ్రెస్ విషయ నిర్ణయ సభలో ప్రసంగిస్తూ గనిలో చిక్కుబడిన వారిని రక్షించేందుకు చేయగలిగిందంతా చేస్తున్నామన్నారు. ఎంతమందిని కాపాడగలమో చెప్పలేమనీ కొంతమందినైనా కాపాడే అవకాశం ఇంకా ఉన్నదని తమ అభిప్రాయమనీ అన్నారు. అత్యంత శక్తివంతమైన పీరు రోడు పంపులు అమెరికా నుంచి నేడో రేపో రానున్నవన్నారు. కాపాడటం కుదరని వారి కుటుంబాలకు, బిడ్డలకు తగు సహాయం చేయగలమన్నారు.

కేంద్ర కార్మికమంత్రి శ్రీ రఘునాథరెడ్డి కె. ఎం. నగర్ నుంచి నిన్న ఢిల్లీ, వచ్చి గని ప్రమాదం గురించి తమ శాఖ అధికారులతో చర్చలు జరిపారు. కె. ఎం. నగర్‌లో ఆయన ప్రధానికి తాము చస్‌నలలో చూసి వచ్చిన వివరాలను ఎరుకపరిచి వున్నారు. శ్రీ రెడ్డి గురువారంనాడు సుల్రీ చస్‌నలా వెడుతున్నారు.

గూపన్ పల్లిలో విద్యార్థినుల శ్రమదానంతో రోడ్డు నిర్మాణం

నిజామాబాదు, డిసెంబరు 30 : జాతీయ సేవా పథకం క్రింద నిజామాబాదు మహిళా కళాశాల విద్యార్థినులు గూపన్‌పల్లి గ్రామాన్ని అభివృద్ధిపరచే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం క్రింద వారు నిజామాబాదు—గూపన్‌పల్లి రోడ్డును (3 కిలోమీటర్లు) హరిజనవాడలో పరిశుభ్రం చేయటం శ్రమదానంతో నిర్మించారు. గ్రామాలలకు పారిశుభ్యం గురించి, చిన్నమొత్తాల పొదుపు అవసరత గురించి వివరించారు.

ఈ కార్యక్రమాల నిర్వహణకు జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ బద్రినారాయణ, సంచాలకుడు సమితి అధ్యక్షుడు శ్రీ రామచంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీమల్కారెడ్డి, గ్రామస్థులు గ్రామంలోని హరిజనులు తోడ్పడ్డారు.

కార్యక్రమాన్ని జిల్లాకలెక్టరు శ్రీ ప్రతాప్ కరన్, శ్రీమతి డి.పి.దేవి ప్రతాప్‌కరన్, జిల్లా పరిషదధ్యక్షులు శ్రీ బి. ఎస్. వీరయ్య సందర్శించారు.

విద్యార్థినుల బృందానికి ఉపాధ్యాయినులు కుమారి ఎం. విజయలక్ష్మి, కుమారి జ్యోతి కర్మలు నాయకత్వం వహించారు. (స్వ.వి.)

సల్గాంపడజిల్లాలో న్యూ స్సు కాలేజి విద్యార్థులు జాతీయ సేవా కార్యక్రమం

హైదరాబాద్, డిసంబరు 30: నారాయణ గూడాలోని న్యూ సైన్సు కాలేజీ విద్యార్థులు జాతీయ సేవా పథకం కింద నల్గొండ జిల్లా దేవరకొండ తాలూకాలోని గొడ కండ్ల గ్రామంలో నిర్వహించిన శిబిరం యీ 29న ఆఖరైంది. కార్య క్రమనిర్వాహకుడు శ్రీ కె. వీరయ్య (శ్రీ పి. వి. వి. ఎస్. మూర్తి యీ శిబిరానికి అధ్వర్యం వహించారు. గ్రామానికి రోడ్లు వేయటం, ఎరువులకు గోతులు త్రవ్వటం, మురుగుకాలువల త్రవ్వకం లాంటి పనులు యీ కార్యక్రమంలో నిర్వహించ బడ్డాయి. విద్యార్థులకు బి. డి. ఒ. లాంటి గ్రామాధికారులు స్థానిక యువజనులతోట్పాటు లభించింది. ఈసందర్భంలో గ్రామీణ సమస్యలకు సంబంధించిన సినిమాలు ప్రదర్శించ బడ్డాయి.

గ్రామంలో బాలుర్లో క్రిమి సంహారక కార్యక్రమము, టీకాలు లేని వారికి టీకాలు వేయటం, యితర అంటు వ్యాధులనివారక కార్యక్రమములను గూడా చేపట్టటం జరిగింది.

ఉస్మానియా విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు డా. పి. జగన్మోహన రెడ్డి, న్యూసైన్సు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పి. సురేందర్, జాతీయ సేవా పథకం సంయోజకుడు శ్రీ గోవర్ధన్, శ్రీ రబ్బానీ ప్రభృతులు యీ 27న యీ శిబిరం ఉద్ఘాటించినప్పుడు జరుపబడగేయాలు, స్వర్యాలతో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు.

ప్రజావసరాలు తీర్చటమే ప్రధానం: సోషలిజం లక్ష్యం పై ప్రధాని వివరణ

కె. ఎమ్. నగర్, డిసెంబరు 31 : పార్టీ ట్రస్టీలో సోషలిజం పైపై పుచ్చుపుటికీ— ముఖ్యంగా అది ప్రజల అవసరాలను తీర్చే దిగా వుండాలి. ఇది రష్యా పద్ధతా, చైనా పద్ధతా, లేదా స్కాండినేవియన్ పద్ధతా అని ఆలోచించడం వ్యర్థం—అని కాంగ్రెసు పిన్నయు నిర్ణాయక సభలో నూట్నాదుతూ శ్రీమతి గాంధి అన్నారు.

రాజకీయ, ఆర్థిక, అంతర్జాతీయ వ్యవహారాలపై కార్యవర్గం రూపొందించిన మూడు తీర్మానాలనూ నిన్న పిన్నయు నిర్ణయసభ ఆమోదించింది. పార్టీ మహాసభలో ఈ తీర్మానాలను నేడు ప్రవేశ పెడతారు. ఇవి, వచ్చే రెండేళ్ళవరకు కాంగ్రెసుపార్టీకి, ప్రభుత్వానికి మార్గదర్శకంగా వుంటాయి.

తీర్మానాలకు, అంగీకరించినట్లు ఆమోదాన్ని వ్యక్తంచేశారు.

దేశంలో సోషలిజం స్థాపన విధానంలో ఎలాంటి మార్పులు వుండవని, అంతర్జాతీయ సంబంధాలలో కాంగ్రెసుపార్టీ అస్సలు సరిగా నిజంగా విధానాన్ని అనుసరిస్తుందని, శ్రీమతి గాంధి ఈ సందర్భంగా పక్కా బెడారు.

ప్రజల హక్కులకు భంగం కలిగేదని పీడీ సర్టీ చెయ్యడం లేదు. నా తండ్రి కాలంలో ఏర్పాటు చేసిన విధానాలనే నేటి పార్టీకూడా అవలంబిస్తున్నది. అప్పుడు ఈ విధానాలను కొందరు "కేంద్రంలో వామపక్ష సిద్ధాంతాలు" అని పేర్కొన్నారు. నాకు కుడి—ఎడమ అనే పేర్లను తగిలించడం ఇష్టం లేదు. విధానాలు ప్రజల అభివృద్ధికి దోహదం చేస్తున్నాయా లేదా అనేదే ప్రధానం, అని ఆమె అన్నారు.

ఆర్థిక ప్రణాళికను ఆమోదానికి వుంచినప్పుడు ఆమె ఈ విధంగా హిందీలోను ఇంగ్లీషులోను ప్రసంగించారు.

ఈ విధానం ఇప్పటిది కాదు. స్వాతంత్ర్యానికి పూర్వం దేశాన్ని అభివృద్ధి చెయ్యడానికి ప్రణాళికా సంఘం పెట్టికి ఒక మార్గం చూపించింది. అనివార్యమైన కారణం వల్ల పార్టీ ఈ విధానాలు నామకః ఎదురు పరచింది. అందులో ప్రయోజనాల గురించి అచ్చట పట్టించుకోలేదు. ఆనాటి కాలంలో దారిద్ర్యాన్ని పారద్రోలి సమానత్వాన్ని సాధించ గలిగేది సమసమాజ విధానం ఒక్కటే. అందుకే కాంగ్రెసు పార్టీ దానిని లక్ష్యంగా పెట్టుకున్నది. సోషలిజాన్ని పెంచ డం ద్వారా ప్రజాస్వామ్యం నిలకడగా వుండ రేదు, అని సభలో పార్శ్వధ్వనాల మధ్య శ్రీమతి గాంధి అన్నారు.

అంతర్జాతీయ వ్యవహారాలపై మాట్లాడుతూ— బంగ్లాదేశ్‌లో విదేశాల జోక్యం ఎక్కువగా వున్నందువల్ల అదేశంలో సుస్థిరత్వం చేకూరలేదని ఆమె అన్నారు.

స్థిరమైన, పటిష్టమైన, నిజమైన విధానాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నప్పుడు బంగ్లాదేశ్‌లో భవిష్యత్తు బాగుపడుతుందని ఆమె సూచించారు.

భారతదేశం శాంతి విధానానికి కట్టుబడి వుంది. కాని, ఈ దేశం వ్యవహారాలతో ఎవరయినా జాక్యం కలిగించుకుంటే తప్పకుండా శాస్తి జరుగుతుంది— అని హెచ్చరించారు.

అత్యవసర పరిస్థితిని అడ్డుగా పెట్టుకుని ఎవరయినా ప్రజలను మోసగిస్తున్నట్టయితే— వారిపై తక్షణ చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఇటువంటి నేరాలను నిరోధించడానికి గట్టి చర్యలు తీసుకుంటామని హామీ యిచ్చారు.

ఆరిజిన్ ఉప ఖండంలో అసంతృప్తి చెలరేగడం కోసం, నిబంధ విధానంలో విదేశీయులను నాటడం కోసం కొన్ని విదేశ శక్తులు ప్రయత్నిస్తున్నాయని శ్రీమతి గాంధి, విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ వై. బి. చవాన్ హెచ్చరించారు.

సోషలిస్టు దేశాలతో భారత దేశం సంబంధాలు చాలా పటిష్టంగా వున్నాయి. ఇవి రానురాను మరింత దృఢతరం అవుతున్నాయి అని శ్రీ చవాన్ అన్నారు.

పాకిస్తాను, భారత దేశాల మధ్య వున్న సమస్యలను 'మరో మూడోపక్షం' అవసరం లేకుండా పరిష్కరించడానికి సిద్ధంగావున్నట్టు శ్రీ చవాన్ ప్రసంగంలో స్పష్టం చేశారు.

మారుతున్న కాలాన్ని బట్టి రాజ్యాంగంలో కూడా మార్పులు అవసరమని చర్చను ముగిస్తూ అధ్యక్షుడు శ్రీ బారువా అన్నారు.

అఖిల భారత కాంగ్రెసు సంఘంలో వున్న 850 సభ్యులలోను 690 మంది మహమ్మదుకు మద్దతుయిస్తున్నట్టు శ్రీ బారువా తెలియజేశారు.

దేశం సంపన్నం కావడానికి చవాన్ చిట్కా

కె. ఎమ్. నగర్, డిసెంబరు 31: గత ఆరు మాసాలలో ప్రజలు పనిచేసినట్టుగా అయిదు సంవత్సరాలు కృషి చేసినట్టయితే భారత దేశం ప్రపంచంలో ఒక సంపన్న దేశంగా పేరొందుతుందని విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ వై. బి. చవాన్ అన్నారు.

విషయ నిర్ణయ సభలో మాట్లాడుతూ మన దేశం పేద దేశం కాదు. సహజవనరులు, మానవశక్తి, మనకు అర్థశక్తియంగా వున్నాయి. దేశంలో వున్న నైపుణ్యాన్ని వూతగా తీసుకుని లభించే వనరులను పూర్తిగా వినియోగించు కోవాలి అన్నారు.

భారతీయుల మేధాశక్తి అపారం. వారు నైపుణ్యాన్ని గడించని రంగం లేదు. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా ఉన్నతమైన పదవుల్లో మన భారతీయులు పనిచేస్తున్నారు అన్నారు.

ఆంధ్ర కాలేజి టీచర్లకు యు.జి.సి. స్కేళ్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 31 : విశ్వవిద్యాలయ, కళాశాల అధ్యాపకులకు యు. జి. సి. స్కేళ్ళను అమలు పరిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమ్మతించింది.

ఆ రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ఈ సంగతిని కేంద్ర విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్‌కు నిన్న తెలియజేశారు. ఈ కొత్త జీతాల స్కేళ్ళను అమలుపరిచేందుకు తగు చర్యలు తాము హైదరాబాదు తిరిగి వెళ్ళిన మీదట తీసుకోబడతాయని కూడా శ్రీ రావు శ్రీ హసన్‌కు తెలిపారు.

వసతి గృహం గోల్కొండకు తరలింపు: అంధుల ధరణా

హైదరాబాదు, డిసెంబరు 31 :యాకుత్ పురాలోని అంధుల నివాస గృహాన్ని గోల్కొండ పట్ట లంగర్ హౌస్‌కు మార్చ కూడదని అధికారులకు విజ్ఞప్తి చేసినా, పెడచెవిని పెట్టిన కారణంగా ఈ గృహంలోని అంధులు సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరు కార్యాలయం దగ్గర 29 నుంచీ ధరణా చేస్తున్నారు.

యాకుత్ పురాలోని ఈ గృహంలో అంధులు వయో వృద్ధులు చాలా కాలంగా నివసిస్తున్నారు. అంధులలో చాలా మంది కళాశాలలోను సమీపంలోని పాఠశాలల్లోను, చదువు కుంటున్నారు.

ఈ మధ్య ఈ గృహాన్ని సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరు గోల్కొండ లోని లంగర్ హౌస్‌కు తరలించారు. విద్యార్థులకు ఎదురయ్యే కష్ట నష్టాలను సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరుకు, సెక్రటరీకు జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. అంతదూరం నుంచి వచ్చి చదువుకోవడం అంధులకు చాలా కష్టమని, నివాస గృహం స్థానాన్ని మార్చవద్దని కోరుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా కొందరు విద్యార్థులు సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరు కార్యాలయానికి వచ్చి రెండు రోజులైంది. ఆహారం లేకుండా, చలిలో బాధపడుతూ అక్కడే వున్నారు. అయినా, అధికారులు పట్టించుకోవడం లేదని శ్రీ మేకా కోమలేశు, శ్రీ సిద్ధవటం వెంకటరావు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

హైదరాబాద్ వాతావరణం

హైదరాబాద్, డిసంబరు 31: నగర వాతావరణం నిన్న యీ విధంగావుంది:—

అధికోష్ణం:	27	సె.
అల్పోష్ణం:	12	సె.
తేమ:	31	శాతం.

ఈ రోజు ఆకాశం నిర్మలంగా వుంటుంది. రాత్రి ఉష్ణోగ్రత తగ్గవచ్చు.

మిగులు భూముల పంపిణీలో కాంగ్రెస్ కార్యకర్తల పాత్ర: జగ్‌జీవనరాం వివరణ

కామగుతమారుసగర్, డిశంబరు 31: భూకమంపుచట్టాల అమలును కేవలంప్రభుత్వ యంత్రాంగంపైనే ఆధారపడకుండా ప్రతి గ్రామంలోను మిగులు భూములు సక్రమం పద్ధతులలో పంపిణీ అయ్యేటట్లు చూడ వలసినదిగా వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు.

భూములున్న కాంగ్రెస్ సభ్యులందరూ వ్యవసాయకూలీలకు కనీస మజూరీలు చెల్లిస్తున్నారో లేదో కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం నివేదికలు తెప్పించాలని ఆర్థిక పరిస్థితి గురించిన తీర్మానంపై చర్చలో పాల్గొంటూ ఆయన పైవిధంగా సూచించారు.

వ్యవసాయకూలీలకు కనీస మజూరీలు మార్కెట్టులలో చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నదని, సర్టీ యొక్క యీ నిర్ణయాన్ని అమలుజరుపటానికి కాంగ్రెస్ వారు ముందుకు రావాలనీ ఆయన ఉద్బోధించారు.

ఆర్థిక రంగంలో ప్రభుత్వం సాధించిన ఘన విజయాలను ప్రస్తావించి కొన్నిసంస్థల దేశాలలో సహా చాలా దేశాలు ద్రవ్యోల్బణాన్ని నిరోధించటంలో విఫలమైనప్పుడుభారత ప్రభుత్వం యీ దోరణిని అరికట్టగలిగిందని శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు. ధరలను అదుపు చేయటం నేడు సమస్యకానీ, గిట్టుబాటు స్థాయి దాటి ధరలు పడిపోకుండా చూడటంద్వారా ఉత్పత్తి దారుల శ్రేయస్సును కాపాడటమే యిప్పుడు సమస్య అనీ ఆయన వివరించారు.

గ్రామీణ ప్రాంతాల ప్రతినిధులు కొందరు చేసిన ప్రసంగాలను తిప్పికొడుతూ ప్రభుత్వం ఉత్పత్తి దారుల శ్రేయస్సును మాత్రమే కాక, పేదకుటుంబాల శ్రేయస్సును గూడా కాపాడవలసి వున్నదనే విషయాన్ని అందరూ గుర్తించాలని అన్నారు.

"పాడకపు దారులు పట్టణాలలో మాత్రమే వుంటాయనుకోవటం తప్పు. రైతు స్వాలంబన ఉత్పత్తి మీద ఆధారపడి వుండగల చిన్న కమతాదారులు దాదాపు 70 శాతం వున్నారు. మిగతా కాలంలో వారు పనికొరకు నుంచి కొనుక్కోవలసిందే.

కాబట్టి అధారధాన్యాల ధరలు న్యాయమైన స్థాయిలో వుండటం వారికి ఎంతో ప్రయోజనకరంగా వుంటుంది.

అధారధాన్యాల ధరలు న్యాయమైన స్థాయిలో వుండేటట్లుచూడటానికేంద్రము, రాష్ట్రాలు గూడ చర్యలు తీసుకున్నాయి. చాలా రాష్ట్రాలు, సేకరణ ధరలు నిర్ణీత ధరగా ప్రకటించివున్నాయి. ముఖ్య ధాన్యాల ధరలు క్వింటాల్ రు. 74 లు పడిపోకుండా చూడటానికి అధారసంస్థ మార్కెట్‌లో ప్రవేశించింది. అని శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరించారు. తమ శాఖ ఈ విధంగా పరిశీలిస్తోందని ఆయన తెలియజేశారు.

విమానాశ్రయంలో బాంబు పేలుడు: 13 మంది మృతి

న్యూయార్క్, డిసెంబరు 30 : న్యూయార్క్ లాగార్డియా విమానాశ్రయంలో (ట్రాన్స్‌వర్ల్డ్ ఎయిర్‌లైన్స్‌సంస్థకు చెందిన సరుకుల విభాగంలో గతసాయంత్రం బాంబుపేలుడు సంభవించింది. ఆకస్మిక సంభవించిన ఈ పేలుడు కారణంగా కనీసం 13 మంది ప్రయాణికులు మరణించగా మరో 75 మంది గాయపడ్డారు.

ఈ ప్రమాదం సంభవించిన కొద్దిక్షణాలకే ఒకఅజ్ఞాతవ్యక్తి న్యూయార్క్‌లోని యు.పి. ఐ. ప్రధాన కార్యాలయానికి టెలిఫోన్ చేసి పాలస్తీనా విమోచన సంస్థ పక్షాన బాంబు పేలుడు బాధ్యత తమదేనని విశదం చేశాడు.

పాలస్తీనా విమోచన సంస్థకు చెందిన దాడి విభాగపుదళం వారి చర్యయే ఈ పేలుడు అనీ, అణచివేతచర్యలకు పూనుకుంటున్న జియోనిస్ రాజ్యం (ఇస్రాయిల్)తో సంబంధాలు కలవారికి చావూ నష్టసాధనమూ శిక్షఅని అజ్ఞాత వ్యక్తి టెలిఫోన్‌లో హెచ్చరించారు.

ఈ టెలిఫోన్‌వార్త అధికారికమో అనధికారికమో తాము వెంటనే చెప్పజాలమని అధికారులు అన్నారు.

జనవరి 11 న సుఖాదియా పదవీ స్వీకారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కామగాతమారు, డిశంబరు 30 : ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా నియుక్తులైన శ్రీసుఖాదిన్‌లాల్ సుఖాదియా, జనవరి 11వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తారని తెలుస్తున్నది.

75వ కాంగ్రెస్ మహాసభ సందర్భంగా యిక్కడికి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ బరువా గం వెంగళరావు, బుధవారం ఉదయం న్యూఢిల్లీ మీదుగా హైదరాబాదుకు బయలు దేరారు.

ఆర్.ఎస్.ఎస్., ఆనందమార్గ సంస్థల అజ్ఞాత చర్యలు: ప్రధాని హెచ్చరిక

కె.ఎం. నగర్, డిసెంబర్ 30: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం, ఆనందమార్గ్ విషయంలో వున్నప్పటికీ వారి దొంగచాటు కార్యకలాపాలు ఇంకా సాగుతూనేవున్నాయని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఎ.ఐ.సి.సి.కి చెందిన వివిధ విభాగాల సమావేశములో వెల్లడించారు.

"ఆర్. ఎస్. ఎస్. గురించి తెలియనిచోట్ల ఇప్పుడు ఆ సంస్థ బలంగా నిలబడుతున్నది. నిషేధం విధించాక వారి కార్యకలాపాలు ఏమీ తగ్గలేదు. వారిప్పుడు సంఘటితంగా, రహస్యంగా వ్యవహరిస్తున్నారు" అని చెప్పారు.

అల్పసంఖ్యాకుల విషయంమాసే విభాగంలో మాట్లాడుతూ శ్రీమతి గాంధి నిషేధంలోవున్న సంస్థ కార్యకలాపాలు గురించి జాగ్రత్తగా కనిపెట్టుతూ కేంద్రరాష్ట్ర అధికారులకు సకాలంలో నివేదిస్తూ వుండాలని అల్పసంఖ్యాక వర్గాలవారిని కోరారు. మన సామాజిక జీవనం నుంచి అసలు ఇటువంటి ఉండాలి.''

ఉర్దూ గురించి నా ప్రసంగంలో ఏమీ ప్రస్తావించలేదు. అయినా అది నా మనసులో వున్నది.

సభ్యులు కొందరు శివసేనపై నిషేధం విధించాలని కోరారు. ప్రధాన మంత్రికి మరికొన్ని సమస్యలు కూడా నివేదించబడినవి.

బి. ఎస్. టి. యు. సి. ఏర్పాటు చేసిన కార్మిక విభాగం సమావేశంలో మాట్లాడుతూ కార్మికులు ప్రస్తుతానికి బహుమతులు ఆశించకుండా తమ శక్తికొలది దేశప్రజలకు సేవ చేయాలని కోరారు. ఇంకా ఇలా అన్నారు.

"ఉత్పత్తి పెంచడంలో కార్మికులు హృదయపూర్వకంగా సహకరించాలి. సర్వులో ముఖంగా ఉత్పత్తి పెంచకుండా దేశం శక్తివంతము, సౌభాగ్యవంతము కాజాలదు. మీకు ఎన్నో సమస్యలున్నాయని నాకు తెలుసు. వాటిని గురించి వెంటనే శ్రద్ధ వహించడం అవసరమే. కాని నేడు మన కర్తవ్యం దేశాన్ని శక్తివంతము, స్వయంపోషకం గావించడమే. మిగతావన్నీ అల్ప సమస్యలే."

"అగ్ర రాజ్యంగా రూపొందిన ప్రతి దేశము పారిశ్రామికోత్పత్తిపైననే ఆధారపడి వున్నది. ఉత్పత్తి ఉత్పత్తికార్మికుల శ్రమపై ఆధారపడి వుంటుంది. కనుకనే మీరు కష్టించి పనిచేయడేశాన్ని శక్తివంతం గావించాలి."

మహిళావిభాగం సమావేశంలో ప్రసంగిస్తూ 20 సూత్రాల కార్యక్రమాన్ని విజయవంతం గావించడానికి కృషి చేయాలని ఉద్బోధించారు.

గాలిగుమ్మటంలో సంజయ్ విహారం

కె. ఎం. నగర్, డిసెంబరు 31 :యువజన కాంగ్రెసు నాయకుడు శ్రీ సంజయ్ గాంధి గాలి గుమ్మటం పైనుండి కాంగ్రెసు పార్టీ మహాసభను సందర్శించారు.

ఈ గాలి గుమ్మటానికి శ్రీ విశ్వ బంధు గుప్త పైలట్‌గా వ్యవహరించారు. ఈ గాలి గుమ్మటం పైకెగిరింది. సుమారు ఒకగంట సేపు గాలిలో విహరించింది.

శ్రీ గాంధి ఈ విహారంలో ఆనందోత్సాహాలను వెల్లడించారని జెలోనింగ్ క్లబ్ కార్యదర్శి ఆర్. కనర్ అన్నారు.

చండీగఢ్‌కు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో వున్న ఒక గ్రామంలో గాలి గుమ్మటం నేలమీదకు దిగింది.

న్యూఢిల్లీ, డిసెంబర్ 30: తెల్లకాగితాన్ని తక్కువధరకు అందజేసే పథకాన్ని విద్యా సంబంధమైన ప్రచురణలకు కూడా విస్తరించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.

భూ సంస్కరణలు: అవరోధాల తొలగింపునకు ప్రభుత్వ చర్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కామగతమారుసగర్, డిశంబరు 31: భూసంస్కరణం అమలులో ఎదురయ్యే చట్ట సంబంధమైన అవరోధాలను అధిగమించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నదని రక్షణమంత్రి శ్రీ బన్సీలాల్ నిన్న వెల్లడించారు.

అఖిలభారత కాంగ్రెస్ 75వ సభలలో ఆర్థిక విధాన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ దాదాపు అన్ని రాష్ట్రాలలో భూసంస్కరణలకు సంబంధించిన శాసనాలనుచేసి 20 సూత్రాల కార్యక్రమం ప్రకటించబడిన అనంతరం ఈ శాసనాలను అమలు పరచడానికి ఉద్యతంగా కృషి చేస్తూన్నదనీ, అయితేన్యాయస్థానాలస్టేపుత్తర్వులవంటివి ఈ శాసనాల అమలుకు అవరోధాన్ని కల్పిస్తున్నయని ఈ అవరోధాలను అధిగమించడానికిగాను ప్రభుత్వం తీసుకోదగ చర్యలంగురించి ఆలోచిస్తూందని ఆయన చెప్పారు.

ద్రవ్యోల్బణాన్ని అతి తక్కువ కాలంలో అరికట్టడం గుప్తధనాన్ని బయటికి లాగడం ప్రభుత్వం సాధించిన ఘనవిజయాలని శ్రీ బన్సీలాల్ పేర్కొన్నారు.

చట్టవిరుద్ధంగా కర్మాగారాలను మూయడాన్ని నిబ్బంధిని రిట్రెంచ్ చెయ్యడాన్ని ప్రభుత్వం అనుమతించదని ఆయనహామీ ఇచ్చారు. ప్రభుత్వం కార్మికుల హక్కులను తప్పక పరిరక్షించ గలదన్నారు.

యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించవలసిన ఆవశ్యకత గురించి శ్రీ బన్సీలాల్ నొక్కివక్కాణించారు. ఈ పని చేసే పరిశ్రమలు ముందుకన్నా బాగాపని చేస్తాయని, ఉత్పత్తి పెరుగుతుందనీ ఆయన యాజమాన్యాలకు సూచన చెప్పారు.

నగరాలు లడ్డదిడ్డంగా పెరగడాన్ని ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని, అందువల్ల అన్ని సబ్బుదాలను, నగరాలనూ క్రమంగా అభివృద్ధి పరచడానికి గాను ప్రభుత్వం పథకాలను సిద్ధం చేయగలదని, పట్టణ భూపరిమితి చట్టాన్ని అమలు పరచినతరువాత మిగులు భూమి పేదలకు పంచడం జరుగుతుందని రక్షణమంత్రి చెప్పారు.

50 గ్రామీణ బాంకులలో ఒక్కొక్కదానికి 100 శాఖలు ప్రారంభించబడుతాయని, ఈ 5 నేల కొత్త బాంకులు గ్రామీణ చేతివృత్తుల వారి, చిన్న మధ్య రకం రైతుల అవసరాలను తీర్చగలవని మంత్రి చెప్పారు. అత్యవసర పరిస్థితి ప్రకటనకు దారితీసిన సంఘటనలను వివరిస్తూ, బాధ్యత లేని పత్రికలవారు, ప్రతిపక్షాలు దేశాన్ని ఆర్థికంగా బలహీన పరచి, రాజకీయంగా అస్థిరతావాతావరణాన్ని సృష్టించారని మంత్రి ఆరోపించారు. అత్యవసర పరిస్థితి ప్రకటనానంతరం అన్ని రంగాలలోను ఉత్పత్తి పెరిగిందని, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం దేశానికి కొత్త అవకాశాలను కల్పించిందని అన్నారు.

కేంద్రరహస్యాలు, ఎరువులు మంత్రి శ్రీ సి. సి. షెట్టి మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితిలో ఆర్థిక వ్యవస్థ మూడుపువ్వులు ఆరు కాయలుగా వృద్ధి చెందినదన్నారు. రైతులు, పెరిపోన్లు, ఇంకా ఇతరశాఖలు పూర్వంలో పోల్చిచూస్తే ఇప్పుడు ఎంత సమర్థంగా పని చేస్తున్నాయో అందరికీ తెలిసినదేనని, ఆయన అన్నారు. అత్యవసర పరిస్థితిలో, ముందు సమ్మెలు వగైరాల ద్వారా ప్రతికూల ఆర్థిక వ్యవస్థకు అవరో

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

గోల్కొండపత్రికా ప్రాంతం, హైదరాబాద్ వద్ద ఆర్టిఫైబర్స్ వర్క్సు చేయుటకు పెద్దమొత్తం కాంట్రాక్టునకు పెండరు ఫారములు జారీ చేయుటకై అర్హులైన కంట్రాక్టర్ల నుండి గారిజన్ ఇంజనీర్ (ప్రాజక్టు) గోల్కొండ హైదరాబాద్—500008 వారిచే దరఖాస్తులు కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ రు. 2.50 లక్షలు. ఇతర వివరములకు తేదీ 31—12—75 గల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 683(1001)/75

కావలెను

10th పాసయిన తప్పనిసరిగా ఉద్యోగులు లేరడియో మానవ్యాపారింగ్ ఫర్ములో, పొదుపులో పనిచేయు రేడియో ట్రయినింగ్ సెంటరుకు కావలెను. ప్రస్పెక్టసుకు రు. 1 ఎం. ఒ. చేయుండి.

Principal, L.R.E.College(Govt. Regd) Arundel pet, 1st Line, (Donkaroad) Guntur.2.

మార్కెట్ ధరలు

బంగారం-వెండి ధరలు

హైదరాబాద్

హైదరాబాదు, డిసెంబరు 30 :—

బంగారం తులం	రూ.	610—00
వెండి 1 కిలోగ్రాం		1150—00
10 గ్రాములు		12—00

బొంబాయి, కలకత్తాలలో

స్టాండర్డ్ బంగారం (రెడీ)	రూ.	525—00
వెండి (రెడీ)	రూ.	1155—00
కలకత్తా—వెండి (రెడీ)	రూ.	1150—00

హైదరాబాద్

నూనెగింజల మార్కెట్

హైదరాబాద్, డిసెంబరు 30 : నూనె గింజల మార్కెట్లులో ఈ రోజు క్లోసింగ్ ధరలు ఇట్లా ఉన్నాయి:

ఆముదపు గింజలు	100 కి.	రు.	117—00
,, నూనె	10 కి.	రు.	37—25
,, పిట్టు	70 కి.	రు.	35—00
వేరుశనగ గింజలు	80 కి.	రు.	210—00
,, నూనె	10 కి.	రు.	56—50
,, పిట్టు	70 కి.	రు.	59—00

బొంబాయి

నూనెగింజల మార్కెట్

బొంబాయి, డిసెంబరు 30 :—

ఈ రోజు క్లోసింగు ధరలు ఇట్లా వున్నాయి :

ఆముదం గింజలు	—
1976 (ఏప్రిల్)	169—00
వేరుశనగ గింజలు	—
1976 (ఏప్రిల్)	214—00

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, డిసెంబరు 30: యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యూనిట్ ధరలు డిసెంబరు 31న ఇట్లా వుంటాయి: అమ్మకం రూ. 10—60 కొనుగోలు 10—30.

ఢిల్లీ లాటరీలు : Lottery—F—10/75 తేదీ 27 డిశంబరు 1975

మెడికల్ అసోసియేషన్ హాలు, దర్యాగంజ్, న్యూఢిల్లి—6 యందు తేది 27—12—75 సా. 5—00 గంటలకు జరిగిన ఢిల్లీ లాటరీస్ 74వ డ్రా ఫలితములు క్రింద ప్రకటించబడినవి.

మొదటి బహుమతి :— రు. 100000 (లేక దానికి బదులు ఒక 35 హెచ్. పి. ట్రాక్టరు, 1 ప్రీమియర్ పద్మనీకార్, రెఫ్రిజరేటర్ మరియు 1 మోటార్ సైకిల్) H 158504

రెండవ బహుమతి :— రు. 10,000 L 100555

మూడవ బహుమతి :— (12) రు. 1,000 ఒక్కొక్కటి

సీరీసు G	సీరీసు H	సీరీసు I	సీరీసు J	సీరీసు K	సీరీసు L
122227	123234	177046	195289	106082	194714
186558	187600	156837	185591	139323	188678

బుగత బహుమతి :— (1200) రు. 50 ఒక్కొక్కటి (ప్రతి సీరీస్ లోను 200) ప్రతి సీరీసులోనూ క్రిందికడపటి మూడు అంకెలతో అంతమయ్యే అన్ని నెంబర్లకు.

సీరీస్ G	సీరీస్ H	సీరీస్ I	సీరీస్ J	సీరీస్ K	సీరీస్ L
300	147	835	073	535	458
224	805	905	627	958	246

పండుగ సందర్భముగా 10-12-1975 తేదీన జరిగిన మినీ డ్రా ఫలితములు

మొదటి బహుమతి (6) రూ. 5000 లేక దానికి బదులు ఒక టివి సెట్ ఒకటికి. G 152354 H 108736 I 116203 J 148655 K 103181 L 109583

రెండవ బహుమతి (6) రూ. 1000 ఒక్కొక్కటికి G 101656 H 118352 I 170215 J 108302 K 125147 L 188408

మూడవ బహుమతి (6) రూ. 500 ఒక్కొక్కటి. G 138059 H 119555 I 199429 J 105084 K 161759 L 122907

4వ బహుమతి (48) రూ. 100 ఒక్కొక్కటి GHIJKL సీరీస్ అన్నింటికి వర్తించును.

146556 191052 177364 104506 178700 147755 185420 151214

మొదటి, రెండవ బహుమతులు గెలుపొందిన టిక్కెట్లు కలిగియున్నవారు తమ టిక్కెట్లతోబాటు పాస్‌పోర్టు సైజు ఫోటోను మొదటి తరగతి మేజిస్ట్రేట్ అటెస్టు చేయించి స్వయంగా జాయింట్ డైరెక్టర్, ఢిల్లీ లాటరీస్, ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ, వికాస్‌భవన్, ఐ. పి. ఎస్టేట్స్, న్యూఢిల్లీ వారికి దాఖలు చేయవలెను. ఇతర బహుమతులు గెలుపొందినవారు బహుమతి మొత్తానికి సాధారణమైన అడ్వాన్స్ స్టాంపుడు రశీదుతో బహుమతి టిక్కెట్ల వెనకవైపు సంతకంచేసి పూర్తి చిరునామా వ్రాసి, పైరసీదు జతపర్చి రిజిస్టరు పోస్టులో పంపవలెను. బహుమతి పొందిన టిక్కెట్లన్ని కూడా 27 జనవరి 1976 లోపు దాఖలు చేయవలెను.

గమనిక:—వార్తాపత్రికలలో ఫలితములు ప్రకటన జరిగినవుడు ఏవైనా వాతావ్యులు పడినచో, పొరపాటు ముద్రణలకు ఢిల్లీలాటరీస్‌కు బాధ్యతలేదు.

తేదీ 28-1-76 న జరుగనున్న మా మరుసటి 75 వ డ్రా యందలి ప్రత్యేక ఆకర్షణలు

మొదటి బహుమతి రూ. 1,00,000 (లేక దానికి బదులుగా ఒక 35 హెచ్.పి. ట్రాక్టర్, 1 ప్రీమియర్ పద్మనీ కారు, రెఫ్రిజరేటర్ 1 మోటార్ సైకిల్)

క్రొత్త సంవత్సరం సందర్భంగా 9 & 16-1-1976 తేదీలలో జరుగనున్న మినీ డ్రాల ప్రత్యేకత

ఆకర్షణీయమైన బహుమతులలో వెయ్యిటిక్కెట్లు గల బ్లాకులందు 4 బహుమతులుగ్యారంటీ, మొత్తం బహుమతుల సంఖ్య 3000

ఢిల్లీ లాటరీస్‌లో పెట్టుబడి పెట్టుటవలన మీరు ఒక కార్యానికి సహాయపడుటయే గాక మీరు మీకే సహాయ పడుదురు.

అంతయును ఒక్క రూపాయితోనే.

గమనిక : ప్రైజులిస్టు పూర్తిగా కావలసినవారు స్వంతఅడ్రసుగల స్టాంపులు అంటించిన కవరు పంపినయెడల పంపబడును.

Lachman Singh, సైన్యాన్నియల్ అడ్వయిజర్, జాయింట్ డైరెక్టర్, ఢిల్లీ లాటరీస్.

శ్రీమన్యం జగ్గమ్మగారిసత్రం-పాలకొల్లు

టెండరు నోటీసు

పశ్చిమగోదావరిజిల్లా, నర్సాపురం తాలూకా పాలకొల్లు పట్టణములో యున్న శ్రీ మన్యం జగ్గమ్మగారి సత్రంనకు ఈ దిగువ తెలుపబడిన పని చేయుటకు అనుభవము కల కంట్రాక్టర్ల వద్ద నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఈ క్రింద సంతకము చేసిన వారిచే టెండర్లు 6—1—1976వ తేది సాయంకాలం 5 గంటలవరకు వారికార్యాలయమునందు స్వీకరించబడును.

సదరు టెండర్లు పోజరైన టెండరుదార్ల సమక్షమున 8—1—76వ తేది ఉదయం 10 గంటలకు పశ్చిమగోదావరి జిల్లాదేవాదాయ ధర్మాదాయశాఖ అసిస్టెంటు కమీషనరువారిచే ఏలూరులోని వారి కార్యాలయమునందు తెరవబడును. ప్రతియొక్క టెండరు దారు రూ.7,350లు ధరావత్తు చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారివద్ద నుండి సక్రమమైన రశీదు పొంది టెండరుతో జతపర్చి సంపవలెను. ధరావతులేని టెండర్లు స్వీకరించబడవు. పనికి సంబంధించిన ఎస్టిమేటు, రూల్సు, షరతులు వగైరావివరములు పాలకొల్లులోని శ్రీ క్షీరపురం అన్నదాన సమాజం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారి కార్యాలయమునందు ఆఫీసు పనిచేయువేళలలో తెలుసుకొనవచ్చును. ఏ కారణము తెలుపకయే, ఏ ఒక్క టెండరునైనను లేక మొత్తం అన్ని టెండర్లను తిరస్కరించుటకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారికి అధికారము కలదు.

పని వివరము : సత్రం బిల్డింగ్ మరియు కళ్యాణ మండపము కట్టుబడి.

ఎస్టిమేటు నిలువ : రు. 1,47,000

పని పూర్తిచేయవలసినకాలము 12 మాసములు.

పాలకొల్లు, 24.12.75 | వీరమాచనేనిపట్టాభిరామారావు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ (ఆర్ అండ్ బి) శాఖ

టెండరు నోటీసు No. 54/1975—76 తేది 12—12—75

ఈ క్రింద వివరించిన పనులకు, రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండియు, మరియు సేరు గల సంస్థల నుండియు, ఆయా పనులకు ఎదురుగా తెలిపిన తేదీలయందు సాయంత్రము 3—30 గంటలవరకు సీలువేసిన టెండర్లను సూపరింటెండింగ్ ఇంజనీరు, (ఆర్. అండ్ బి,) వరంగల్ సర్కిల్, హనుమకొండ వారికి దాఖలు చేసుకొనకోరబడుచున్నవి.

టెండర్లు అందుకొనబడిన దినమునందే సా : 4 గంటలకు (జ. ఎస్. టి.) తెరువబడును. ఈ సమయము నందు టెండరర్ల అధికారము గల ప్రతినిధులు మాత్రము హాజరు అగుటకు అనుమతింప బడెదరు.

క్రమ నెంబరు.	పని పేరు	కాంట్రాక్టు నమూనా.	ధరావత్తు సొమ్ము: టెండరుతో డి. డి. లేక చలాను రూపంలో చెల్లించవలసిన రొక్కం 1%	ధరావత్తు సొమ్ము: ఏ. బి. పూర్తి చేయు కాలమందు బ్యాంకు గ్యారంటీ 1%	టెండరు ఫారము మరియు స్పెసిఫికేషన్లు జారీ చేయు ఇంజనీరు పనిచేసే.	టెండరు దాఖలు చేయు తుది తేదీ.	టెండరు తెరువబడు తేదీ.	టెండరు షెడ్యూల్సు జారీకి దరఖాస్తు దాఖలు చేయుటకు తుది తేదీ.	టెండరు షెడ్యూల్సు జారీ చేయు తేదీ.	టెండరు అంగీకరించు తుది తేదీ.	టెండరు సెట్టు కంట్రాక్టరు తిరిగి పంపు తేదీ.
1	2	3	4	5	6	7	8	9	10	11	12
1.	వరంగల్ జిల్లా నందు నిమ్మికల్—దంతలపల్లి రోడ్డుపైనున్న ఎన్నకుంట చెరువు నర్సర్లస్ కొరకు అడ్డముగా Ch. 938.00 3V 5 M వెడల్పు ఆర్.సి.సి. స్లాబ్ కలర్టరు నిర్మించుట.	ఎల్.ఎస్.	రు. 1,500	రు. 1.000	ఇ. ఇ./ ఆర్ & బి./ వరంగల్.	8 నెలలు.	రు. పై 52.50	7—1—76	9.1.76 మరియు 10.1.76	17.1.76	IIIవ తరగతి, ఆపైన

టెండరు డాకుమెంట్లు మరియు స్పెసిఫికేషన్లను పైన తెలుపబడిన విధముగా ఏ పనిదినములోనైననూ సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి., ఆర్. అండ్ బి, వరంగల్ సర్కిల్, హనుమకొండ వారి ఆఫీసు నుండి పొందవచ్చును.

గమనిక:—(1) టెండరు డాక్యుమెంటుఖరీదును గవర్నమెంటు ఖజానాలోగాని లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మరియు దాని బ్రాంచీలలో చేసియందైనా యీ క్రింది హెడ్ ఆఫ్ ఎక్కౌంటునకు చెల్లించ వలెను.

Major Head: 882 Cash remittances and adjustments between officers rendering Accounts the same — Accountant General/Accounts officer

Minor Head: Public works Remittances (I) in favour of Executive Engineer P.W.D. R & B Division mentioned in column 6 of the notice and the challan should accompany the application

2. ధరావతు సొమ్ము యీ క్రింది హెడ్ ఆఫ్ ఎక్కౌంటునకు చెల్లించ వలెను.

Major Head: 843 civil Deposits.

Minor Head: Revenue Deposits (I) K. Deposits and Advances (b) Deposits not bearing interest. In favour of the Executive Engineer P. W. D. (R & B) Division mentioned in column 6 of the notice.

3. ఏ, డి, మరియుఎఫ్. ఎస్. జ. క్రింద రన్నింగ్ ఎక్కౌంటు బిల్లులనుండి 7శ్లర మినహాయించు కొనబడును.
4. టెండరు పోస్టు ద్వారా పంపబడవు, కాబట్టి షెడ్యూలు స్వయముగా తీసుకొనవలెను.
5. టెండరు షెడ్యూళ్ళ ఖరీదుకై చెల్లింప బడు మొత్తము ఏ పరిస్థితిలోను తిరిగి జమ ఇవ్వబడదు.
6. ఏ కారణములు తెలుపక టెండరును అంగీకరించు అధికారి ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లనైనా నిరాకరించు అధికారము కలిగియున్నారు.
7. టెండరు తమ రేట్లను అక్షరములలోను మరియు అంకెలలోను తెలుపుకొనవలెను. వారు ఒక్కొక్క అయిటమునకు మొత్తమును కూడా తెలుపుకొనవలెను.
8. యీ పని పూర్తి చేయుటకు ముందుగా తగినట్టి యిన్‌కంటాక్స్, అధికారులనుండి పొందిన ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్లను దాఖలు చేసుకొనవలెను.
9. రిజిస్ట్రేషన్ వివరములను దాఖలు చేయుచు, దరఖాస్తు చేసినట్టి రిజిస్టర్డు కంట్రాక్టర్లకు మాత్రమే యీ పనులకు సంబంధించిన టెండరు డాక్యుమెంట్లు జారీ చేయ బడును. (రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు యొక్క సర్టిఫైడ్ నకలు దాఖలు పర్చవలెను.)
10. డిమాండు డ్రాఫ్ట్ లేక చలాను లేని దరఖాస్తులు గమనింపబడవు.

సూపరింటెండింగ్ ఇంజనీరు

(ఆర్ అండ్ బి) వరంగల్ సర్కిల్,

హనుమకొండ.

IPR No. 1650/Advt/75

ఆకాశవాణి

బుధవారం డిసెంబర్ 31

హైదరాబాద్—ఎ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సుభాషితాలు 6.55 వైతాళిక 7.15 జానపద గేయాలు 7.30 చిత్ర సీమ 8.20 ప్రాం. వార్తలు 8.25 తెలుగు పదసంగం 8.30 వేణువు.

మ. 12.05 వేణువు 12.20 హిందీ పాఠం 12.40 కార్మికుల. కార్యక్రమం 1.00 చిత్రసీమ 1.20 పాడిపంట 1.30 మహిళా సమాజం

సా. 5.30 సంగీతశిక్షణ 5.45 వేణువు 6.30 గ్రామసీమల 6:55 మాటా మంతి 7:15 ఇట్లా వాకిటి 8.00 చిత్ర సీమ 8.45 లలిత సంగీత వాద్యగోష్ఠి 9.30 సంగీతోత్సవం 11.00 ప్రసార సమాప్తి.

విజయవాడ

ఉ. 6.00 వందేమాతరం 6.05 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 7.15 జానపద గేయాలు 7.30 వార్తా వ్యాఖ్య 7.45 చిత్రతరంగిణి 8.20 ప్రాం. వార్తలు 8.25 వాద్యసంగీతం 8.30 గానం.

మ. 11.45 చిత్రతరంగిణి 12.05 గానం 12.40 కార్మికుల కార్యక్రమం 1.00 చిత్రతరంగిణి 1.20 పసిడి పంటలు 1.30 మహిళా సమాజం 2.10 కల్పలత

సా. 5.30 సంగీత శిక్షణ 5.45 లలిత సంగీతం 6.30 యువవాణి 7.15 పంటసీమలు 7.45 వార్తావాహిని 8.15 "సీతాపతిగారి సంసారం" 8.25 పాన్పా పాగడ 8.30 శ్రోతలతో ముఖాముఖి 9.30 సంగీతోత్సవం 11.00 ప్రసారసమాప్తి.

విశాఖపట్నం

ఉ. 6.00 వందేమాతరం 6.05 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.55 వాద్య గోష్ఠి 7.15 క్లారినెట్.

మ. 12.00 మధుమంజరి 1.20 మధురిమ.

సా. 6.15 స్థానిక ప్రకటనలు 8.00 వరోడ్ 8.30 రాగలహరి 9.30 సంగీతోత్సవం.

ఆరోగ్యశాఖమంత్రి పర్యటన

హైదరాబాద్, డిసెంబరు 30: ఆరోగ్య శాఖ మంత్రి, శ్రీ కె. రాజమల్లు, జనవరి మూడున హైదరాబాదు నుండి బయలుదేరి సాయంత్రకోట వెడ్తారు. మరునటి రోజు కాకినాడలో హైకోఫ్రాబిక్ విక్రయశాలను సందర్శిస్తారు. పిఠాపురం, రాజమండ్రిలో హైకోఫ్రాబిక్ విక్రయశాలలు ప్రారంభోత్సవం చేస్తారు. జనవరి 5న ఉదయం రాజధానికి తిరిగి వస్తారు.

నేటి రాత్రి

9-30 గంటలకు

వివిధ భారతిలో

పెద్దమనిషి

చిత్రంపై ప్రత్యేక కార్యక్రమం వినండి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

కొత్తగూడెం థర్మల్ స్కీము iv స్టేజి—యూనిట్స్ 7 & 8

నెం: C 458/KGM-IV/75 స్పెసిఫికేషన్‌కు చెందిన టెండరు నోటీసు యొక్క

పొడిగింపు ప్రకటన

KTPS iv వ స్టేజి తాలూకు వాటర్ ట్రీట్‌మెంటు ప్లాంట్ సిస్టమ్ యొక్క క్లారిఫికేషన్ ప్లాంటుకు చెందిన కెమికల్ హౌస్, ఫ్లాష్‌మిక్చర్, క్లియర్‌వాటర్ వెల్ మరియు యితర అపర్టినెంట్ పనులలోనూ క్లారిఫైయర్‌కు సివిల్ వర్క్సు నిర్మాణమునకై పిలువబడిన టెండర్లు".

పైన తెలుపబడిన టెండర్లు విక్రయించుటకు ఆఖరు తేదీ 8—1—1976 వరకు పొడిగింపబడినది. ఈ టెండర్లు తేదీ 17—1—76 నాడు మధ్యాహ్నము 2గంటల వరకు అందుకొనబడును మరియు సదరు టెండర్లు అదే దినమున సా. 3 గంటలకు తెరవబడును. ఇతర షరతులు & నిబంధనలు మార్పులు లేక యథావకారముగా వుండగలవు.

టెలిఫోన్ : 30506.
ఎక్స్‌టెన్షన్: 204 లేక 217
తంతి : 'HYDRAULICS'

ఏ. జి. రఘోత్తమరావు,
ఫోర్ సీస్ ఇంజనీరు/ సివిల్
విద్యుత్ సౌధ, హైదరాబాద్—500049

ప్రకటన

హైదరాబాదు సెంట్రల్ డివిజన్ నం. I & నం. II సెంట్రల్ పి. డబ్ల్యు. డి. హైదరాబాద్‌నందు యీ క్రింద తెలిపిన నమూనా దరఖాస్తునందు తెలిపిన విధముగా సివిల్ ఇంజనీరింగ్ అప్రెంటిస్ ట్రయినీల నియామకమునకై యీ దిగువ తెలిపిన షరతులకు లోబడి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. మొత్తం ఖాళీలు: ఆరు (3 షెడ్యూల్డులకు & 3 డిస్క్రిమినేటర్లకు.) (ఒకటి షెడ్యూలు కులమునకు మరియు ఒకటి షెడ్యూలు తెగలకు రిజర్వు చేయబడినవి.)
2. అర్హతలు : యేదైనా గుర్తింపబడిన యూనివర్శిటీనుండి డిగ్రీ (సివిల్ ఇంజనీరింగ్) లేక దీనికి సమానం. లేక భారత ప్రభుత్వమునచే గుర్తింపబడిన ఏ ఇన్‌స్టిట్యూట్ నందైన పొందిన డిప్లమా (సివిల్ ఇంజనీరింగ్)
3. వయస్సు : 1—1—1976 నాటికి 18—25 యేండ్లు, షెడ్యూలు కులము మరియు షెడ్యూలు తెగల అభ్యర్థుల విషయంలో 5 యేండ్లు సడలింపబడును.
4. ట్రెయినింగ్‌కాలము: 15—1—1976 నుండి ఒక యేడాది.
5. స్టైపెండు : పట్టభద్రులకు మరియు డిప్లమాదార్లకు వరుసగా నెలకు రూ. 250/— మరియు నెలకు రూ. 150.
6. ట్రెయినింగ్ స్థలము : (1) హైదరాబాద్‌నందుగల హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నం. I పి. పి. డబ్ల్యు. డి. హైదరాబాదు. (2) హైదరాబాద్‌నందుగల హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నం. II పి. పి. డబ్ల్యు. డి. హైదరాబాదు.
కాంట్రాక్టు విధము : ఎన్నికైన అప్రెంటీసులు భారత ప్రభుత్వముయొక్క నిర్ణీత ఫారమునందు కాంట్రాక్టు ముగింపు, స్కూరిటి వగైరాలను గురించి ఒకబాండును వ్రాసియివ్వవలెను. సదరు బాండు యొక్క వివరములు యీ ఆఫీసునందు మాడవచ్చును.

పి పి డబ్ల్యు నందు అప్రెంటీస్‌నకై సివిల్ ఇంజినీరింగ్ డిగ్రీ/ డిప్లమాదార్ల నియామకమునకై దరఖాస్తుయొక్క నమూనా

1. పేరు :
2. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి రిజిస్ట్రేషన్ నం :
3. పుట్టిన తేదీ :
4. అర్హతలు : (ఎ) విద్యా విషయిక (బి) సాంకేతిక
5. కులము :

సంతకము

పైనమూనాలో దరఖాస్తులను యీ ఆఫీసునకు తేదీ 9—1—1976 నాటికి ధృవపత్రములు, సర్టిఫికేట్లు, డిగ్రీలు వగైరాల అటెస్టెట్ కాపీలతో చేరునట్లు పంపవలెను.

(సం) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నం 1

పి. పి. డబ్ల్యు. డి. సుల్తాన్‌బజార్, హైదరాబాద్—500001.

అనంతపూర్ జూనియర్ కళాశాలల క్రీడోత్సవాలు

ఉరవకొండ, డిశంబరు 29 : అనంతపురం జిల్లా జూనియర్ కళాశాలల క్రీడలు ఈనెల 7 నుంచి 13 వరకు ఇక్కడ జరిగాయి. స్థానిక పంచాయతి అధ్యక్షుడు శ్రీ డి. పుల్లయ్య ప్రారంభోత్సవము చేశారు. స్టేట్‌బాంక్ బ్రాంచి మేనేజర్ శ్రీ డి. కృష్ణమూర్తిరావు, సర్పంచ్ శ్రీ సి. పి. వెంకటస్వామి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి. రామ్మూర్తి రామ్మూర్తి ప్రసంగించారు. శ్రీమతి డి. యశోదాబాయి కృష్ణమూర్తి బహుమతి ప్రదానం చేశారు. కె. సంజీవరావు వందన సమర్పణ చేశారు.

విజేతల వివరాలు: హాకీ—ప్రభుత్వ జా. కళాశాల, ధర్మవరం (విన్నర్స్), ప్రభుత్వ జా. కళాశాల, అనంతపూర్ (రన్నర్స్), ఫుట్‌బాల్—ప్రభుత్వ జా. కళాశాల, కల్యాణదుర్గ్ (విన్నర్స్), ప్రభుత్వ జా. కళాశాల పెనుగొండ (రన్నర్స్), కో—కో—ప్రభుత్వ జా. కళాశాల, తాడిపర్తి (విన్నర్స్) ప్రభుత్వ జా. కళాశాల, కల్యాణదుర్గ్ (రన్నర్స్), షార్ట్‌బాల్—ప్రభుత్వ జా. కళాశాల, తాడిపర్తి (విన్నర్స్), ప్రభుత్వ జా. కళాశాల, మదకశిర (రన్నర్స్) ప్రభుత్వ జా. కళాశాల, మదకశిర (రన్నర్స్), బాడ్మింటన్—ప్రభుత్వ జా. కళాశాల, ధర్మవరం (విన్నర్స్) ప్రభుత్వ జా కళాశాల, అనంతపూర్(రన్నర్స్), బాస్కెట్‌బాల్—ప్రభుత్వ జా.కళాశాల, ధర్మవరం (విన్నర్స్), ప్రభుత్వ జా. కళాశాల, అనంతపురం (రన్నర్స్), వాలీబాల్—ప్రభుత్వ జా. కళాశాల, అనంతపురం (విన్నర్స్), ప్రభుత్వ జా. కళాశాల, కదిరి (రన్నర్స్), క్రికెట్—ఎస్. ఎస్. బి. కళాశాల, అనంతపురం (విన్నర్స్), ప్రభుత్వ కళాశాల, కదిరి (రన్నర్స్), జాలియగీతం: ప్రభుత్వ కళాశాల, ఉరవకొండ మొదటి ప్రభుత్వ కళాశాల, కదిరి రెండవ ఎస్. ఎస్. బి. కళాశాల, అనంతపురం (మూడవ) స్థానములు లభ్యమయ్యాయి.

అనంతపూర్ విశ్వవిద్యాలయ అథెటిక్ క్రీడలు

అనంతపూర్ విశ్వవిద్యాలయ అథెటిక్ పోటీలు ఇక్కడ ప్రారంభమయ్యాయి. గవర్నరు శ్రీ ఎస్. నోబుంరెడ్డి ప్రారంభించారు.

మొదటిరోజు పోటీల వివరాలు:

పురుషుల 5000 మీ. పరుగు: బి. మెంజెల్స్ (బొంబాయి) ప్రథమస్థానం, నిరూప్ థామస్ (మీరట్) ద్వితీయస్థానం, నాట్‌పరన్‌రాయ్ (మగధ) తృతీయస్థానం సంపాదించారు. ట్రిపుల్ జంప్: ఎస్. అశోక్ (కాలికట్) మొదటి, డి. శాలి (కేరళ) రెండవ, కె. ఎల్. శివగౌడ (మైసూర్) మూడవ స్థానములు పొందారు.

షాట్‌పుట్: రణవీర్‌సింగ్ (పంజాబ్) ప్రథమ, మోహన్‌సింగ్ (గురునానక్) ద్వితీయ ఇంద్రప్రకాశ్‌సింగ్ (గురునానక్) తృతీయ స్థానములు సంపాదించారు.

మహిళలు: 1500 మీ. పరుగు. ప్రమీలా కుమారి (పంజాబు) ప్రథమ, ఉత్తమ్‌రాజ పుట్ (పంజాబ్) ద్వితీయ, సీరా వర్గీస్ (కేరళ) తృతీయ స్థానములు గెలుచుకొన్నారు. డిస్కస్: గీతా అమిన్ (గుజరాత్) ప్రథమ, లోరైక్ మాఖ్యూ (మద్రాసు) ద్వితీయ, భక్తవార్ కాంభట్ట (బొంబాయి) తృతీయ స్థానములు పొందారు.

కడపజిల్లా జూనియర్ కళాశాలల క్రీడోత్సవాలు

రాయచోటి, డిశంబరు 30 : కడప జిల్లా అంతర్ జూనియర్ కళాశాలల క్రీడోత్సవాలు ఇక్కడ జరిగాయి. స్థానిక డాక్టరు ఆర్. రమాదేవి అధ్యక్షత వహించారు. రాయచోటి జూ. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రామారెడ్డి క్రీడా నివేదికను సమర్పించారు. డా. ఎస్. సంగమ్మ బహుమతి ప్రదానం చేశారు.

విజేతల వివరాలు :—

క్రికెట్— ఎస్. ఆర్. కె. జూ. కళాశాల కడప (విన్నర్స్), ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, కడప (రన్నర్స్), హాకీ— ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, కడప (విన్నర్స్), ఎస్. ఆర్. కె. జూ. కళాశాల, కడప (రన్నర్స్), ఫుట్‌బాల్—ప్రభుత్వ జూ. కళాశాల, రాజంపేట(విన్నర్స్) ప్రభుత్వ జూ. కళాశాల, కోడూరు (రన్నర్స్), సాఫ్ట్‌బాల్— ప్రభుత్వ జూ.కళాశాల, రాజంపేట (విన్నర్స్) ప్రభుత్వ జూ. కళాశాల, కోడూరు (రన్నర్స్), వాలీబాల్ —డి. ఎస్. ఆర్. అండ్ ఎం.ఆర్.ఎం.జూ. కళాశాల, పోరుమామిళ్ల (విన్నర్స్) ప్రభుత్వం జూ. కళాశాల రాయచోటి (రన్నర్స్), కో—కో ప్రభుత్వ జూ.కళాశాల, రాయచోటి (విన్నర్స్), ఎస్. కె. పి. జూ.కళాశాల, బద్వేల్ (రన్నర్స్), బాడ్మింటన్ (సింగిల్స్) ప్రభుత్వ జూ. కళాశాల (పులివెందుల) (విన్నర్స్), ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల కడప, (రన్నర్స్), బాడ్మింటన్ (డబుల్స్) ప్రభుత్వ జూ. కళాశాల, పులివెందుల(విన్నర్స్), ప్రభుత్వ జూ. కళాశాల, రాజంపేట(రన్నర్స్).

రాజంపేట ప్రభుత్వ జూ. కళాశాల చాంపియన్ షిప్ సాధించింది.

బందరులో రు. 8 లక్షల్లు లెక్కకురాని ఆస్తి

బందరు, డిసెంబరు 29: ఇక్కడి ప్రముఖ రస్కుల అంగళ్లు, ఇండ్లపై ఆదాయంపన్ను శాఖ అధికారులు, ఇన్‌స్పెక్టర్లు ఆకస్మికంగా చేసిన తనిఖీలలో లెక్కలలో చూపని పరకలు, బంగారం, నగదు వగైరా రు. 8 లక్షలకు పైగా కనుగొనబడినట్లు చెప్పబడింది. ఈ పర్కలు తమ సంపదను ఆదాయాన్ని స్వచ్ఛందంగా వెల్లడించే పథకం క్రింద బహిరంగ పర్చుకునేందుకు హైదరాబాదు వెళ్లే ఆతృతలో వున్నట్లు అధికార్లు భావిస్తున్నారు.

అధికారుల దాడులవలన పెద్ద పర్కలు, వడ్డీ వ్యాపారస్థులలో ఇక్కడ పెద్ద కలవరం కలిగిస్తోంది. (స్వ.వి)

DGSD

DIRECTORATE GENERAL OF SUPPLIES & DISPOSALS

DELHI • BOMBAY • CALCUTTA • MADRAS

1976 జనవరి నెలకు వేలము కార్యక్రమము :

సెంట్రల్ రీజియన్

1. 5.1.76 ఉ. 10కి కంట్రోలర్ ఆఫ్ టెలిగ్రాఫ్ స్టోర్స్, నేతాజీనగర్, న్యూఢిల్లీ—మినలేనియస్ స్క్రాప్సు, ట్రాన్స్‌మిటింగ్ & రిసీవింగ్ ఎక్విప్‌మెంటు.
2. 7/8.1.76 ఉ. 10.30కి వి. ఎస్. డి. మోరాట్ కంటోన్‌మెంటు—వివిధ రకములైన బండ్లు అనగా మోటారుసైకిళ్లు, విల్లీస్ కార్లు, ట్రక్కులు 1 టన్ను ఎస్ ఎస్ ఎస్ లేలాండ్ 3 టన్ను టి.ఎం.బి. వగైరా.
3. 15/16.1.76 ఉ. 10 గంటలకు వో. టి. జి. పరాన్‌కోట—వివిధ రకములైన బండ్లు— 160 నెంబర్లు అనగా మోటారు సైకిళ్లు, ట్రక్కులు 1 టన్ను ఎస్. ఎస్. ఎస్. లేలాండ్ 3 టన్నులు టి. ఎం. జీలు వగైరా వగైరా.
4. 17.1.76 ఉ. 10 గంటలకు ఆర్. హెచ్. ఎస్. డి. పఠాన్‌కోట, పలుపరిమాణాముల సంచులు, టన్నులు, డ్రమ్ములు, బారెల్సు, సీసాలు, వగైరా.
5. 20.1.76 ఉ. 10 గంటలకు ఇంజనీరు పార్కు, ఢిల్లీ కంటోన్‌మెంటు— సైల్ డ్రైవింగ్ ఎక్విప్‌మెంటు.
6. 22.1.76 ఉ. 10.30 గంటలకు. సి. వో. డి. చియోకి—మొబైల్ క్రేన్, ట్రక్ స్ట్రియల్ లో లోడింగ్. (ట్రాక్టర్స్) ఇండస్ట్రియల్, మోటారు సైకిళ్లు, 1 టన్ను ట్రక్కులు ఎస్. ఎస్. ఎస్., విల్లీస్ కార్లు, లేలాండ్ 3 టన్నులు (పెయింటర్లు వగైరా.
7. 28/29

ఫోన్ నెం: 74591.

రాజ్ ట్రేడింగ్ కం॥

వైన్ మర్చంట్సు

రాజగోపాలాచారి వీధి. గవర్నర్‌పేట,
విజయవాడ.

ఈ శీతాకాలానికి సంచలనం కలిగించే
మా బహుమతిగా మీరందరు
ఒక గ్లాస్ టంబ్లర్ ఉచితం! ఉచితం!
ప్రతి బోని స్కాట్ బాటిల్‌తో
(170 ఎం.ఎల్.) తప్పకుండా పొందండి.
నేడే త్వరపడండి.

బోని స్కాట్ విస్కీ

మీరు పొందండి.

— ఇది యెంతో ఉత్సాహాన్నిచ్చే
విందుదనం గల విస్కీ ....
స్టాకు అయిపోయేంత వరకు
వర్కారాంధ్రకు మాత్రమే
ఈ బహుమతి యివ్వబడును.

IZRA

అత్యంత అధునికమైన
పాలరాతి నమూనా
మొజైక్ టైల్స్
మరియు యితర టైల్స్ సిద్ధంగావున్న
మాస్టర్కునుండి కొనండి. వివరములకు:
మెట్రో టైల్స్ & సిమెంట్ వర్క్స్
1 వ అంతస్తు 15—2—696/8,
సిధి అంబర్ బజారు, హైదరాబాద్.
ఫోన్ : 43930.

ఇల్లు అమ్మబడును

తెనాలి ఉప్పు బజారు వీధిలో (క్రొత్త అంతెన ఉప్పుపైపు) ఉన్న 100 చ. గ. ల విస్తీర్ణములో యున్న పెంకుటిల్లు అమ్మబడును. ఎ. నెం. 3335, కొనదలచిన వారు ఖద్దర ఆయింటిలోనే వున్న పోస్టల్‌తో మాట్లాడుకొనవచ్చును లేదా 9/82/75 ఫ్లాటింగ్ వీధి, యిస్లాంపేట, విజయవాడ-1లో స్వీయ తెలుసుకొనవచ్చును.

మద్రాస్ సిటి సివిల్ కోర్టులో
(on the file of III add. City Civil Judge)

A. S. No. 99 of 1974 against
O. S. No. 2702 of 1970.

మెస్సర్స్ కాశివెట్టి వారిటీస్ అప్పీలెంటు/వాది
వి. సి. నాగన్నచెట్టి ఇతరులు
—రెస్పాండెంటు/ప్రతివాది.

టు: (1) శ్రీ వి. సి. వెంకటేశం చెట్టి
C/O వి. సి. త్రిలోక్‌నాథ్, 45
వెంకటాచలమొదలివీధి, మద్రాసు—3.

(2) శ్రీ కె. వి.వి. బాలసుబ్రహ్మణ్యంచెట్టి
స్ట్రీటు నెం.843, కలంపర్ కరులా
నిధి నగర్, మద్రాసు—78.

పై అప్పీలు తేది 16-1-76న
గా. మద్రాసు మూడవ అడిషనల్ సిటి సివిల్
జడ్జివారి సమక్షంలో విచారణ జరుగును.

(సం) ఆర్. ఎస్. వెంకటాచారి,
అడ్వొకేటు.



ఖమ్మం తాలూకా భూమి తనఖా బాంకు వారు సన్నకారు రైతులకు మంజూరీ చేసిన రు. 11 లక్షల 50 వేల రూపాయల చెక్కులను ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు గత 24వ తేదీన రైతులకు పంపిణీ చేసినప్పటి చిత్రం. బాంకు అధ్యక్షులు శ్రీ శాదా సులక్ష్మీ నరసయ్య స్వాగతం చెబుతున్నారు. మంత్రులు శ్రీయుతులు బత్తిన సుబ్బారావు, మండలి వెంకట కృష్ణారావు, రాజ్యసభ సభ్యులు శ్రీ కోట పున్నయ్య, జలగం కొండలరావు, వీరవెల్లి నరసింహారావు గారలు వేదికపై ఉన్నారు.

ఎన్నికలవాయిదాకు పలువురు కాంగ్రెస్‌వాదుల సమర్థన

కాంగ్రెసు ఆఫీసులో తంతితపాలామంత్రి బూట్ల గల్లంతు

కామగతమారు, డిసెంబరు 30: కేంద్ర తంతితపాలాశాఖామంత్రి డా. శంకర్‌దయాల్ శర్మ ఇక్కడ ఆయన బూట్లజతను పోగొట్టుకున్నారు.

కార్యనిర్వాహకవర్గం సమావేశం తర్వాత వెడదినా ఆయన బూట్లు లభించలేదు. ఆయన వట్టి పాదాలతో నడవవలసివచ్చింది. తర్వాత ఒక జత చెప్పులను సంపాదించుకున్నారు.

'నేను పోగొట్టుకున్న బూట్లు చాలా విలువయినవి. అంతఖరీదయిన బూట్లు నేనెప్పుడూ కొనుక్కోలేదు'అని ఆయన విచారం వెలిబుచ్చారు.

సర్వాంతర్యామి జాతీయ కాంగ్రెసు

కామగతమారునగర్, డిసెంబరు 30: ప్రతిపక్షాల ఉనికి గురించి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరాయ్ ఇలా వర్ణించారు.

"దేశంలో ఏదో ఒకటి రెండుప్రాంతాలో జనసంఘం పెత్తనం చేస్తూ వుండవచ్చు. అలాగే కమ్యూనిస్టు (మా) పార్టీ ఒకటి రెండు తాలూకాల్లోను, కమ్యూనిస్టు పార్టీ ఒకటి రెండు సబ్ డివిజన్లలోను ఏలుతూ వుండవచ్చు".

"కాని భారత జాతీయ కాంగ్రెసు సర్వత్రా ఆవరించివున్నది. ప్రతి తాలూకా, గ్రామం, డివిజన్, ప్రతిచోట కనుపిస్తుంది"

విషయ నిర్ణయసంఘం సమావేశంలో మాట్లాడుతూ శ్రీ రాయ్ మిగతా ప్రతిపక్షాలను గురించి ఏమీ చెప్పలేదు.

ప్రముఖుల మృతికి సంతాపం

కామగతమారునగర్, డిసెంబరు 30: దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గణనీయంగా కృషి చేసిన డా. సర్వేపల్లి రాధాకృష్ణ, శ్రీమతి నెర్లీ సేన్‌గుప్త, కె. కామరాజు, ఎల్. ఎన్. మిశ్రా, వి. కె. కృష్ణమీనన్, శ్రీమతి బసంతీదేవి, టి. టి. కృష్ణమాచారి, బర్కతుల్లాఖాన్, ప్రముఖులు సుచేతా కృపలాని, మృదులా సారాభాయి, కుమారి పద్మజా నాయుడు, డా. ఎస్. ఎస్. హార్టీకర్, ఆగ్లాల్ చౌదరి, శంకరరావుదేవ్, ఖండూభాయిదేశాయ్, సేఠ్‌గోవింద్‌దాస్, మరో 118 మంది మృతికి సంతాపం ప్రకటిస్తూ కాంగ్రెస్ విషయ నిర్ణయ సభ తీర్మానాలు చేసింది.

సభలో పాల్గొన్న ప్రతినిధులు మౌనంగా నిలిచి వారి ఆత్మశాంతికి ప్రార్థన చేశారు.

కె. ఎన్. నగర్, డిసెంబరు 30 :— అత్యవసర పరిస్థితిని కొనసాగించాలని, లోక్‌సభ ఎన్నికలు వాయిదా వేయాలని అధిష్ఠాన వర్గం తీసుకున్న నిర్ణయాన్ని రాజకీయ తీర్మానంపై జరిగిన చర్చలో పెక్కుమంది సమర్థించారు.

శ్రీ మనూభాయిషా మాట్లాడుతూ గుజరాత్ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెసు విజయం బట్టి చూస్తే పార్లమెంటు ఎన్నికలు వాయిదా వేయించడానికి కారణం భయం, సందేహం ఎంతమాత్రం కాదని స్పష్టమవుతుందన్నారు. వోటర్ల అభిప్రాయం గమనించకుండా మరో ఏడాది పాటు పరిపాలించే అభిప్రాయం కూడా కాంగ్రెసుకు లేదని చెప్పారు.

గుజరాత్ పంచాయతీ ఎన్నికలలో గ్రామీణ వోట్లలో 80 శాతం కాంగ్రెసుకు అనుకూలంగా పడ్డాయి. వచ్చే ఏడాది కాలంలో 20 సూత్రాల కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాలకు లాభదాయకంగా ఇంకా త్వరత్వరగా అమలు చేయవలసి వున్నది.

"ప్రభుత్వ ప్రయివేటు రంగం ఉద్యోగులలోను, విద్యా పారిశ్రామిక వ్యవస్థలలోను క్రమశిక్షణ బలంగా నాటుకున్నది. దీనిని సద్వినియోగం గావించడానికి అత్యవసర పరిస్థితి పొడిగింపును వాడుకోవడం జరుగుతుందని నా ఆశ" అని వివరించారు.

శ్రీ సత్యపాల్ మితల్ పంజాబీలో మాట్లాడుతూ అధిష్ఠానవర్గం నిర్ణయాలు దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ముఖ్యమని చెప్పగా సభ్యులు హర్షధ్వనాలు గావించారు.

భారతీయ విద్యాభవన్ ప్రచురించిన 3 గ్రంథాలు: శ్రీ చవాన్ ఆవిష్కరణ

న్యూఢిల్లీ, డిశంబరు 30: భారతీయ విద్యాభవన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక సభలో ఆధ్యాత్మిక, సంస్కృతి, మతాలకు సంబంధించి మూడు గ్రంథాలను విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ వై. బి. చవాన్ విడుదల చేశారు.

ఈ గ్రంథాలను భారతీయ విద్యాభవన్ ప్రచురించింది. రామకృష్ణ ఆశ్రమానికి చెందిన శ్రీ స్వామి రంగనాథానంద ప్రఖ్యాత సంగీత శాస్త్రజ్ఞుడు దిలీప్‌కుమార్‌రాయ్, భవన్స్ ఉపాధ్యక్షుడు శ్రీ జె శుక్లాల్‌పాలీ ఈ గ్రంథాలను రచించారు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. రాయ్, ఆరోగ్యమంత్రి డా. కరన్‌సింగ్, పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ గ్రంథాల ప్రాశస్త్యం గురించి ఉపన్యసించారు.

శ్రీ స్వామి రంగనాథానంద రచించిన గ్రంథాన్ని శ్రీమతి గాంధీ ప్రస్తుతించారు. ఉపరాష్ట్రపతి శ్రీ జట్టి కూడా ఈ సందర్భంగా ప్రసంగించారు.

కోయంబత్తూరు, డిశంబరు 30: తమిళనాడు శాసనసభకు, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు జరగాలని ముఖ్యమంత్రి శ్రీ కుణానిధి నిన్న కోరారు. ప్రస్తుత శాసనసభ పదవీకాలం వచ్చే ఫిబ్రవరి 19 వ తేదీ తో ముగుస్తుంది.

డి. ఎం. కె. ఎన్నికల నిధి నిమిత్తం వివిధ జిల్లాశాఖల కార్యదర్శులు మొత్తం పన్నెండు లక్షల రూపాయలు శ్రీ కరుణానిధికి అందజేశారు.

భారతీయ ఆంగ్లసాహిత్యానికి పాఠ్య క్రమంలో తగిన స్థానం

మధుర, డిసెంబరు 30: అండర్‌గ్రాడ్యుయేటు, పోస్టు—గ్రాడ్యుయేటు పాఠ్యక్రమంలో ఆంగ్లంలోని భారతీయ సాహిత్యానికి ఒక గౌరవనీయమైన స్థానం ఇవ్వవలసిన సమయం ఆసన్నమయింది ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆంగ్ల విభాగం ప్రధానాచార్యులు శ్రీ ఎన్. కె. కుమార్ సూచించారు.

అఖిల భారత ఆంగ్ల భాషాధ్యాపకుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ కొన్ని పరిమితులున్నప్పటికీ ఆంగ్లంలోవున్న భారతీయ సాహిత్యానికి గుర్తింపు, ప్రోత్సాహం ఇవ్వాలని, ఇది కేవలం బ్రిటిష్ లేదా అమెరికన్ సాహిత్యానికి జనించిన అక్రమ సంతానంగా భావించి త్రోసిపుచ్చరాదని దానిని తృణీకార భావంతో చూడకూడదని చెప్పారు.

శ్రీ కుమార్ 'ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా' సంపాదకవర్గ సభ్యులలో ఒకరు. ఆయన తమ ప్రసంగంలో భారతీయ గేయకవులు, కథకులు, నవలా రచయితలు పాశ్చాత్య విమర్శకుల మెప్పును పొందారని ఆంగ్ల భాషకు సాగనుల దిద్దారని, భిన్న వ్యక్తుల మనోభావనలకు చక్కని రూపకల్పన చేయగలిగారని అన్నారు. ఆక్స్‌ఫర్డ్ స్థాయికి సమంగా ఇంకా అందుకోలేకపోయినా, విస్తృతమయిన పరిధిలో రచనలు చేయగలిగారని ఉద్ఘాటించారు.

ఆంగ్లంలో సమకాలీన కవితను పాశ్చాత్య కవుల కవితారీతులతో పోల్చారు. కాల్పనిక రచనలు బంకించంద్ర చటర్జీ (1864) మొదలుకుని అరుణ్‌జోషి, అనితాదేశాయ్‌ల (1975) వరకు ఎలా ఎప్పటికప్పుడు క్రొత్త వెలుగులు సంతరించుకున్నదీ వివరించారు.

1970 వరకు భారతీయ నవలా రచయితలు సాగించిన కృషి, పాశ్చాత్య పాఠకులకు వారు నివేదించిన విషయాలు ఆయన వివరించారు. భారతదేశంలో ఆకలి బాధలను తరచు ఈ నవలాకారులు తమ రచనలలో జోప్పించారని, తూర్పు దేశాల ఆధ్యాత్మికవాదాన్ని, పాశ్చాత్యుల బహుళికవాదాన్నిపోల్చుతూ రచనలు సాగించారని అన్నారు.

దేశంలో ఆంగ్లం లింకు భాషగా వుండి తీరుతుందని, కొన్నేండ్లవరకు ఇది తప్పదని ఆయన స్పష్టం చేశారు.

భారతీయ రచయితల రచనా రీతుల ప్రత్యేకత గురించి నొక్కి చెప్పారు. పరిశోధనా పండితులను బాగా ప్రోత్సహించాలని శ్రీ కుమార్ తోటి అధ్యాపకులకు సలహా ఇచ్చారు.

మృదంగ విద్వాన్ యల్లా వెంకటేశ్వరరావుకు సన్మానం

హైదరాబాద్, డిసెంబరు 30: మృదంగ విద్వాంసుడు శ్రీ యల్లావెంకటేశ్వరరావు యూరప్ దేశాలలో పర్యటించి వచ్చిన సందర్భంగా స్థానిక సౌత్‌ఇండియన్ కల్చరల్ అసోషియేషన్ వారు కళాభవన్‌లో అభినందన సభ ఏర్పాటు చేశారు. అసోషియేషన్ అధ్యక్షుడు శ్రీ టి. కె. శాస్త్రి అధ్యక్షత వహించారు. ఆంధ్ర ప్రదేశ్ సంగీతనాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ కె. వి. గోపాల స్వామి శ్రీ వెంకటేశ్వరరావుకు కల్చరల్ అసోషియేషన్ తరపున పుష్పహారను, శాలువ నిచ్చి సత్కరించారు.

శ్రీ వెంకటేశ్వరరావు కళానైపుణ్యాన్ని, ప్రతిభా విశేషాలను ప్రస్తుతిస్తూ శ్రీయుతులు పి. బాల గురుమూర్తి, బి. వి.సుబ్బారావు, టి. కృష్ణం రాజు, రమణాచారి,కోడూరి నరసింహారావు, మదురై టి. శ్రీనివాసన్ ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ వెంకటేశ్వరరావు తనకు జరిగిన సత్కారానికి ఉచిత రీతిన కృతజ్ఞత తెలిపారు.

జనవరి 26 లోగా బలహీన వర్గాలకు రు.20 లక్షల పథకాలు

మహబూబ్‌నగర్, డిసెంబరు 30: జనవరి 26 లోగా వెనుకబడిన తరగతుల వారికి, బలహీనవర్గాలకు రు. 20 లక్షల పథకాలను అమలుపరచాలని వెనుకబడిన తరగతుల ఆర్థిక సంస్థ చైర్మన్, ఉద్యోగం— సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి అయిన శ్రీ దిల్‌సుక్‌రామ్ జిల్లా కలెక్టరుతో చర్చలు జరిపారు.

జనవరి 26 లోగా ఈ కార్యక్రమాలను అమలు జరపడంలో బాంకులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం కోసం కేటాయించిన నిధులను సద్వినియోగం చేయాలని ఆయన చెప్పారు. వెనుకబడిన తరగతుల సంస్థ మానేజింగ్ డైరెక్టరు శ్రీ బాబూరావ్ వర్మ కూడా చర్చలో పాల్గొన్నారు.

వెనుకబడిన తరగతులకు చెందిన 447 మందికి రు. 9,91,375 తో పథకాలను ఏర్పాటు చేశారని, అందుకు రు.8,82,985 మార్జినల్ డబ్బును వినియోగించడమైనదని శ్రీ వర్మ చెప్పడించారు.

జనవరి 26 లోగా రు. 20 లక్షలమేరకు పథకాలను అమలుపరచాలని, బాంకులు కూడా రు. 30 లక్షల పథకాలను నిర్వహించవలసి వుంటుందని ఆయన పేర్కొన్నారు.

(పి. ఎ . ఎస్.)

మృతిచెందినఉపాధ్యాయుని భార్యకు సంక్షేమ నిధి సొమ్ము అందచేత

ప్రొద్దుటూరు, డిసెంబరు 30: స్థానిక మునిసిపల్ హైస్కూలులో సెకండరీ గ్రేడు ఉపాధ్యాయునిగా పని చేయుచూ స్వర్గస్తులైన శ్రీ మైదుకూరు సుబ్రహ్మణ్యం సతి శ్రీమతి పద్మావతమ్మకు రాష్ట్ర ఉద్యోగుల సంక్షేమనిధినుండి పదివేల రూపాయలు ఇవ్వబడినవి. ఈ సొమ్మును అందచేయు సందర్భమున జరిగిన సభకు మాజీ కౌన్సిలరు శ్రీమతి కె. యమునా దేవమ్మ అధ్యక్షత వహించారు. శ్రీ పి.హెచ్. సంజన్నగారి ప్రార్థన చేశారు. పట్టణ ఉపాధ్యాయ పరిషత్ కార్యదర్శి శ్రీ దేవనేని ప్రభాకర్ స్వాగత వచనాలు పలికారు. ఉర్దూ రేంజి డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనాబ్ ఇబ్రహీం సాహెబ్, శ్రీయుతులు యస్. వెంకటస్వామి, కె. పి. రూబెన్, యం. జె. సాలమన్, బి. పైదుస్, శ్రీమతి ఆర్. కాంతమ్మ, శ్రీ మైదుకూరు సుబ్రహ్మణ్యం సేవలను ప్రస్తుతించి అతి త్వరలో కుటుంబ సంక్షేమ నిధినుండి పదివేల రూపాయలను మంజూరు చేసిన కమిషనర్ శ్రీ ఆర్. పీటర్‌ని పురపాలక సిబ్బందిని శ్లాఘించారు. శ్రీ పీటర్ ప్రసంగిస్తూ, ఈ సొమ్మును మంజూరు చేయించుటకై ప్రభుత్వ ఉత్తర్వులను ఎప్పటికప్పుడు ఆఫీసుకు అందించి తోడ్పడిన జాతీయ ఉపాధ్యాయ పరిషత్ రాష్ట్ర విభాగపు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు అయిన శ్రీ చంద్రశేఖరయ్య కృషిని కొనియాడారు. తర్వాత కరతాళ ధ్వనులమధ్య శ్రీ పీటరు, శ్రీమతి పద్మావతమ్మకు పదివేల రూపాయల చెక్కును బహూకరించారు. శ్రీ యస్. చంద్రశేఖరయ్య వందన సమర్పణ, జాతీయ గీతములతో సభ ముగిసినది.

శ్రీ రామకృష్ణ సదుత్సవ
శ్రీ విఠల్ ప్రొడక్షన్స్ వారి
కాదేదీ కవితకు పనా

నైజాం: విజయ సురేష్ పిక్చర్స్
అనంతపూరు, కర్నూలు మరియు బళ్లారి:
జయలక్ష్మి పిక్చర్స్
చిత్తూరు: కృష్ణవేణి పిక్చర్స్
మైసూరు: త్రిమూర్తి పిక్చర్స్
కడప: శ్రీశివశంకర ఫిలిండిస్ట్రిబ్యూటర్లు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన నెం. (31) 1975

గ్రూపు II సర్వీసులు (ఎన్.ఎస్.ఎల్.సి. స్థాయి) కాంపిటిటివ్ పరీక్షలు—1975

ఈ క్రింద తెలియపరచిన ఉద్యోగములలో సరాసరి నియమించుటకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌చే ఎన్. ఎస్. ఎల్. పి. స్థాయిలో నిర్వహించే కాంపిటిటివ్ పరీక్షకు హాజరగుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. శాఖాధిపతుల కార్యాలయములలో లోయర్ డివిజన్ గుమాస్తాలు మరియు డైరెక్టరేట్ ఆఫ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్‌లోనూ, డైరెక్టరేట్‌లకు అనుబంధముగా గల అకౌంట్సు విభాగములలోనూ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత భీమా శాఖలోనూ ఎల్. డి. అకౌంటెంట్లు, మరియు సెక్యూరిటీ డిపాజిట్టు చేయవలసిన ఉద్యోగాలకు.

2. శాఖాధిపతుల కార్యాలయాలు, సెక్రెటేరియెట్ శాఖలలో టైపిస్టులు మరియు స్టెనో టైపిస్టులు.

సాధారణ విద్యకు సంబంధించిన టెస్టు / వాలుగు పేపర్లు టెస్టుకు, రెగ్యులర్ టైపిస్టులు మరియు స్టెనో టైపిస్టులుగా ఉన్నవారు గుమాస్తాలుగా మార్చుకొనుటకును, మరియు వాగ్దాన తరగతి సిబ్బంది అనగా అటెండర్లు, పగయిరాలు గుమాస్తాలుగా ప్రమోషనులు గాను, కనీస సాధారణ విద్యార్హత సముపార్జించుట కోసం కూడా దరఖాస్తులు పంపుకొనవచ్చును.

వయసు: ఎల్. డి. గుమాస్తాలు/ఎల్.డి. అకౌంటెంట్లకు: తేది 1.7.1975 నాటికి 17సం.లకు పైన 36సం.లకులోపు.

టైపిస్టులు / స్టెనో టైపిస్టులకు తేది 1.7.75 నాటికి 17 సంవత్సరములకుపైన, 35 సంవత్సరములకు లోపు.

అర్హతలు : ఎల్.డి.సి. /ఎల్. డి. ఏ.లకు పైన గుర్తింపబడిన యూనివర్సిటి నుండి డిగ్రీ పొంది ఉండవలెను. పట్టభద్రులైన అభ్యర్థులు లభించనపుడు కనీస సాధారణ విద్యార్హత గల అనగా ఎస్. ఎస్. ఎల్. సి. లేక ఎస్.ఎస్.సి.లేక హెచ్.ఎస్.సి.లేక వానికి సమాన అర్హతగల అభ్యర్థులు ఉద్యోగంలో నియమించబడుటకు అర్హులు. డైరెక్టరేట్లకు అనుబంధంగా గల అకౌంట్సు విభాగాలలో ఎల్. డి. ఏ. ఉద్యోగాలకు కనీస సాధారణ విద్యార్హత ఎస్. ఎస్. సి. లేక ఎస్. ఎస్. ఎల్. సి. లేక హెచ్. ఎస్. సి. లేక వీనికి సమానమైన అర్హత.

టైపిస్టులు / స్టెనో టైపిస్టులు (i) కనీస సాధారణ విద్యార్హతను అనగా ఎస్. ఎస్. సి. లేక ఎస్. ఎస్. ఎల్. సి. లేక హెచ్. ఎస్. సి. లేక వీనికి సమానమయిన అర్హతను కలిగి ఉండవలెను. (ii) టైప్ రైటింగ్ / షార్టుహాండ్‌లలో హయ్యర్ గ్రేడ్ ఉత్తీర్ణులయి ఉండాలి. హయ్యర్ గ్రేడ్ అర్హతగల అభ్యర్థులు లభించనపుడు, లోయర్‌గ్రేడ్ అర్హతగల అభ్యర్థులు ఉద్యోగములో నియమింపబడుటకు అర్హులుకాగలరు.

షె. కు., షె. తె., వెనుకబడిన వర్గములు, దళిత జాతులవారికి గరిష్ట వయోపరిమితి 5 సంవత్సరముల వరకును, శారీరకంగా అంగవికలులకు 10 సంవత్సరముల వరకు సడలించబడును. మాజీ సైనికులకు, ఎల్. ఎస్. ఏ. సిబ్బందికి, బర్మా, సీలోను కాందిశీకులకు, ఎన్. సి. సి. మాజీ ఇన్‌స్ట్రక్టర్లకు కూడా వయో పరిమితి సడలింపు గలదు. పూర్తి వివరముల కోసం 'అభ్యర్థులకు సూచనలను' పరిశీలించగలరు. కమిషన్ కార్యాలయమునకు దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది 31 జనవరి 1976. చెల్లించవలసిన రుసుం రు. 20—00 యుద్ధంలో సర్వీసు చేసిన (ఐ. ఎస్. ఏ. సిబ్బందితో సహా) వారు, ఎస్.సి., ఎస్. టి., వి.టి., బి. సి. లకు చెందిన అభ్యర్థులు మరియు అంగవైకల్యం గల వ్యక్తులు ఫీజు చెల్లించుటకు మినహాయింపు గలదు.

పూర్తి వివరములను, దరఖాస్తు ఫారములను వ్రాతపూర్వకమైన అభ్యర్థనను దాఖలు చేసి, సెక్రెటరీ, ఆం. ప్ర. పబ్లిక్ సర్వీస్ కమిషన్ హైదరాబాద్ వారి నుండి పొందవచ్చును. అభ్యర్థనతోపాటు అసిస్టెంట్ సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్ వారి పేర్న డ్రా చేసిన 0.50 పైసల క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరును మరియు స్వంత చిరునామా వ్రాసి 1 రూపాయ స్టాంపులు అంటించిన 25 సెం. మీ. × 10 సెం. మీ. సైజు కవరును జత పర్చి పంపవలెను. సరైన కవరుపైన ప్రకటన నెంబరు, తేది కూడా స్పష్టంగా వ్రాయవలెను. సక్రమంగా లేని అభ్యర్థనలు పరిశీలించడం జరగదు.

విచ్చేయండి! విచ్చేయండి!! విచ్చేయండి!!!

అఖిలభారత పశుగణ & కోళ్లప్రదర్శనం

గవర్నమెంట్ ఎస్టేట్ గ్రౌండ్స్ (ఎం.ఎల్.ఏ. హాస్టల్‌వద్ద)
మద్రాసు

తేది 18 జనవరి నుండి 25 జనవరి 1976 వరకు

-: ప్రవేశము ఉచితము :-

ఈ ప్రదర్శనమునందు ముఖ్యముగా :

1. పశువులు, దున్నలు, గొర్రెలు,మేకలు, పందులు, కోళ్లజాతులలో ఉత్తమజాతివి.
2. ప్రీసియన్, జెర్సీ, బ్రవున్ స్విస్, రెడ్—డేన్, మరియు యితర విదేశీరకములు మరియు వాని సంకరజాతివి.
3. పశుపోషణ, చేపల పెంపకము, అడవుల పెంపకము, కుటుంబ నియంత్రణ వగైరాలలోని ఆధునిక విధానముల ప్రదర్శన.
4. ఆహారం, డ్రగ్గులు, పనిముట్లు, పాడి, కోళ్ల ఉపకరణములు, క్రిమి సంహారిణుల తయారుచేయు ప్రముఖుల నుండి పొందిన వివరముల ప్రదర్శన.
5. వివిధ రకాలైన కోళ్లు, పంది మాంసము,పాల ఉత్పత్తుల ప్రదర్శన& అమ్మకము.
6. ఇచ్చటికి వచ్చే ప్రజలకు వినోదము కలిగించుటకుగాను పశువుల పెంపకదారులు / రైతుల సాంస్కృతిక కార్యక్రమములు, ఫిలిం ప్రదర్శనములు. లూప్ ప్రదర్శనలు జరుగు కాలములో ప్రతిదినము సాయంత్రమునందు ఏర్పాటు చేయబడును.

ఉత్తమమైన కోడెలు,ఆవులు, పడ్డలు, ఎడ్లు, గొర్రెలు, మేకలు, పందులు కోళ్లకు బహుమతులు యివ్వబడును.

పంది మాంసములోను మరియు పాలతోను చేయు శ్రేష్ఠమైన పదార్థములకు కూడా బహుమతులు గలవు.

అర్గనైజర్‌లో సంప్రదించండి.

ఏర్పాటు చేసినవారు:— డైరెక్టరేట్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్,
మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ & ఇర్రిగేషన్
(డిపార్టుమెంటు ఆఫ్ అగ్రికల్చర్)
శాస్త్రి భవన్, న్యూఢిల్లీ.

davp 539(70)/75

కర్నాటక రాష్ట్రం లాటరీ

మకర డ్రా
4-1-1976

రు. 4,50,000 లు విలువచేసే
5646 ఆశ్చర్యకరమైన
నగదు బహుమతులు

2 ప్రథమ బహుమతులు
రు. 1,00,000
4 కన్సోలేషన్ బహుమతులు
ఒక్కొక్కటి రు. 2,000

3 ద్వితీయ బహుమతులు
రు. 10,000
4 కన్సోలేషన్ బహుమతులు
ఒక్కొక్కటి రు. 1,200

3 తృతీయ బహుమతులు
రు. 5,000
4 కన్సోలేషన్ బహుమతులు
ఒక్కొక్కటి రు. 800

39 చతుర్థ బహుమతులు
రు. 1,000
28 కన్సోలేషన్ బహుమతులు
ఒక్కొక్కటి రు. 200

42 పంచమ బహుమతులు
రు. 500
84 కన్సోలేషన్ బహుమతులు
ఒక్కొక్కటి రు. 80

420 షష్ఠమ బహుమతులు
రు. 100
840 కన్సోలేషన్ బహుమతులు
ఒక్కొక్కటి రు. 20

1,400 సప్తమ బహుమతులు
రు. 50
2,800 కన్సోలేషన్ బహుమతులు
ఒక్కొక్కటి రు. 10

బహుమతి గెలుచుకున్న టిక్కెట్లకు మరియు సమాచారానికి వెబ్సైట్ కర్నాటక లాటరీలు
@ మైసూరు లాటరీ
@ కర్నాటక లాటరీ

77 వ డ్రా

MCA-MSIL-30

గంటల పంచాంగం

శ్రీ రాక్షస సం. మార్గశిర బహుళ చతుర్దశి 1975 డిసెంబరు 31 బుధవారం బహుళ చతుర్దశి రా. 9—03, జ్యేష్ఠ వ. 2—20, వర్జ్యం రా. 10—13 ం 11—47 కు.

1976 జనవరి 1 గురువారం బహుళ అమావాస్య రా. 8—10, మూల వ. 1—59, వర్జ్యం వ. 12—24 ం 1—59 కు, వర్జ్యం రా. 11—36 ం 1—12 కు.

ఆంధ్రపత్రిక

ఒరు లేయుఁ యొనరించిన
నిరవర యుప్రియము తన మనంబునకుగు దా
వొరులకు నని సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ రాక్షస సం. మార్గశిర బహుళ చతుర్దశి బుధవారం

1975

—:o:—

ఏ విధంగా చూసినా 1975 భారతదేశం చరిత్రలో ఒక ముఖ్యమయిన సంవత్సరం. కొన్ని శతాబ్దాలసాటు అభివృద్ధిలో వెనుకబడిన ఈ దేశం ప్రజలు బ్రిటిష్ పరిపాలన నుండి విముక్తి అయి పాశ్చాత్యదేశాలలోనే ఎక్కువగా పెంపొందిన కొన్ని సాంఘిక, రాజకీయ, ఆర్థిక భావాలచేత ఉత్తేజం పొంది వీలయినంత త్వరలో ఒక అధునిక దేశంగా మారిపోవటానికి సంకల్పించుకున్నారు. మహాత్మా గాంధి వంటి నాయకుల వలన చాలా కాలంగా పాతుకుపోయిన కొన్ని దురాచారాలపట్ల జనంలో విముఖత కలిగింది. స్వతంత్రం తరువాత కొందరు బ్రిటిష్ మేధావుల ప్రభావానికి లోనయిన భారతీయ రాజకీయవేత్తలు, రాజకీయ వాదులు ఒకరకం అభివృద్ధి మార్గాన్ని అనుసరించటానికి నిశ్చయించుకున్నారు. ఈ మార్గం పాశ్చాత్య దేశాలనుంచి అధికంగా దిగుమతి అయిన ప్రజాస్వామ్యభావాలని విస్మరించలేదు. అయితే, కొందరు మేధావులు మాత్రం యీ మార్గం ఎంతో జాగ్రత్తగా పెంపొందించుకుంటున్న ప్రజాస్వామ్య వ్యవస్థకి ముప్పు తీసుకురాలవని హెచ్చరిస్తూనే వచ్చారు. ఇటువంటి వారిలో కీ. శే. రాజగోపాలచారిగారు ఒకరు. వీరి హెచ్చరికలు అంతగా పనిచేయలేదని అంగీకరించక తప్పదు. పండిత జవహర్‌లాల్ నెహ్రూ ఎంత కాదన్నప్పటికీ బ్రిటిష్ మితవాదుల గా నర్గీకరింపబడిన మేధావుల కోవకిచెందిన వారే కనుక ఈ హెచ్చరికల అవసరం కూడా అంతగా కనిపించి ఉండక పోవచ్చు. ఆయన అనంతరం బయటపడిన ధోరణులు కొన్ని కొందరి భయాలని అధికం చేసినప్పటికీ పరిణామాల వేగాన్ని తగ్గించటం వీలు లేకపోయింది. అస్థిమిత వాతావరణం రాజకీయాలలో ప్రవేశించే దాకా దాని ప్రభావం ఎటువంటిదో ఎందరికో తెలిసి రాలేదు. ఈ సంవత్సరం కొన్ని రాజకీయ సంఘటనలు అత్యవసర పరిస్థితిగా వర్ణింపబడుతున్న దానికి దారి తీశాయి. ఈ పరిస్థితి కారణాలు ఆధునిక భారత దేశంయొక్క చరిత్రలో ఇమిడి ఉన్నాయని గుర్తించటం మంచిది. సాంఘిక, రాజకీయ వ్యవస్థలు "అంటు" కట్టినవి కాక వేళ్లు పాతుకుపోయినవి అయినప్పుడే ఫలిస్తాయని మేధావులు చెబుతూనే ఉంటారు. స్వాతంత్రోద్యమం సందర్భంలో చెలరేగిన ఉత్సాహాలు, గతం మీద అభిమానాలు ఈపాటికి కొంతవరకయినా చల్లారి ఉండాలి నిదానంగా ఆలోచించి చూసే సమయం ఒకటి వచ్చింది. ఇటీవలి పరిణామాలు ఏ మలుపు తిరుగుతున్నాయో ఇప్పుడిప్పుడే చెప్పటం కష్టం. కొత్త సంవత్సరం కొత్త ఆశలతో బాటు పాత ఆశలని అన్నిటిని కూడా తీర్చ గలదని ఆశించాలి.

ప్రజాస్వామ్య పద్ధతులద్వారానే రాజ్యాంగంలో మార్పులు

దౌర్జన్యపూరిత విప్లవాలపట్ల ప్రధాని నిరసన: న్యాయవాదుల బాధ్యతలపై వివరణ

కమాగతమారునగర్, డిసెంబరు 30: రాజ్యాంగంలోను, సామాజిక వ్యవస్థలోను మార్పులు ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా రావాలనాని హింసాపూరిత విప్లవాల ద్వారా కాదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి ఉద్ఘాటించారు.

ఇటువంటి మార్పులకోసం ఇతర దేశాలలో దౌర్జన్య పూరిత విప్లవాలు జరుగుతూ వున్నవని, అయినప్పటికీ అట్టి విప్లవాలను మనం సమర్థించలేమని, మార్పులు ఏవయినా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎంతో క్రమశిక్షణతో రావాలని స్పష్టం చేశారు.

నిన్న నిక్కడ అఖిలభారత న్యాయవాదుల మహాసభలో మాట్లాడుతూ శ్రీమతి గాంధి రాజ్యాంగంలో మార్పులు వ్యవహారాన్ని న్యాయవాదులే చర్చించి తమ అభిప్రాయాలనివ్వాలని ప్రజల ఆశయసిద్ధికి ఏంచేయాలో చెప్పాలని కోరారు. అయితే సామాన్య ప్రజలు కూడా ఈ విషయాలు చర్చించాలని ఉత్సుకులయిన నిర్మాణాత్మకంగా అభిప్రాయాలు మార్చివేయటంగా అభిప్రాయపడ్డారు.

రాజ్యాంగాన్ని అప్పుడప్పుడు సవరిస్తూ వుండాలని మమ ఆంగ్లేయులుకూడా చెబుతూ వుండేవారని, అలా సవరించడంలో ఒక ప్రయోజనం, అవసరం అంటూ వుండాలని అన్నారు. లక్ష్యసాధనకు ఫలానా సవరణ ఉపకరిస్తుందా లేదా అనే విషయంకూడా గమనించాలని చెప్పారు. ఈనాడు సమాజంలో వెనుకటికంటే త్వరగా మార్పులు జరుగుతున్నవని; ఈ మార్పులకు అనుగుణంగానే మనం వ్యవహరించాలని అప్పుడే మన సమస్యల పరిష్కారానికి నీలుకలుగుతుందని వివరించారు.

పెక్కు న్యాయసంస్థల పేరులకు ఉదిత న్యాయవాద సహాయం కల్పించడాన్ని అవిహర్షించారు. ఈవిధమయిన సహాయాన్ని పేదలకు ధనికులకు కూడా కల్పించడానికి వీలుగా రాజ్యాంగాన్ని సవరించ వీలులేదా? అని ప్రశ్నించారు. పేదల హక్కులు కాపాడవలసి వుందన్నారు.

వ్యవసాయ — ఇరిగేషన్‌మంత్రి శ్రీ జగజీవన్‌రాం నూట్లాడుతూ రాజ్యాంగంలో మార్పులతోపాటు న్యాయ నిర్వహణ పద్ధతులలో కూడా మార్పులు అవసరమని చెప్పారు. న్యాయ విషయాల సంసం సూచించిన కొన్ని సవరణలను పార్లమెంటు ఆమోదించినా, సామాన్యుని దృష్టితో చూస్తే ఇంకా కొన్ని మార్పులు అవసరమన్నారు.

"అస్తిహక్కును రాజ్యాంగం గ్యారంటీ చేస్తున్నది. కాని లక్షలాది జనానికి అస్తి అంటూ లేదు. ఫలితంగా ఎగుడు దిగుడులు ఏర్పడ్డాయి. పైగా సాపత్తిపరం బాగా వ్యాప్తిలోకి వస్తున్న సిద్ధాంతం. అయితే ప్రజాస్వామ్యానికి కొన్ని ఆటంకాలు ఎదురైనాయి. వీటిని రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించుకోవాలి.' అని వివరించారు.

షెడ్యూల్డ్ కులాలు, జాతి అభ్యర్థులకు ఉద్యోగావకాశాల పెంపుదల

న్యూఢిల్లీ, డిసెంబరు 30: ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమానికి అనుగుణంగా ప్రభుత్వశాఖలలోనూ, ప్రభుత్వ రంగంలోని వివిధసంస్థలలోను షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులకు చెందినవారికోసం ప్రత్యేకించి ఉంచిన ఉద్యోగాలలో వారి నియామకానికి వీలు కల్పించేందుకుషెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులకు చెందిన అభ్యర్థులకు కొన్ని ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. 'పూర్వానుభవం' విషయంలో ఇప్పుడు సరి ప్రత్యేక సడుపాయం కల్పించబడింది. వారికోసం రేటాయించిన ఉద్యోగాలకు నిబంధనల ప్రకారం 'అనుభవం' ఉన్న అభ్యర్థులు లేరని, లేదా సరాకోవచ్చునని రూఢియైన ఏమీటల ఈ నిబంధనను సడలించి, షెడ్యూల్డులులు, షెడ్యూల్డు జాతులకు చెందిన అభ్యర్థులను ఆ ఉద్యోగాలలో నియమించవలసిందిగా యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్‌ను ఆదేశించారు.

కేరళలో అఖిలభారత సంస్కృత వక్తృత్వపు పోటీలు

అల్వా, నవంబరు 18, 19 తేదీలలో భారతప్రభుత్వ విద్యాశాఖ వారు కేరళ రాష్ట్రములోని కోడుంగల్లూర్ విద్యాపీఠంలో అఖిలభారత సంస్కృత వక్తృత్వపు పోటీలు నిర్వహించారు. దేశంలోని పెక్కు రాష్ట్రాల సంస్కృత విద్యాలయాల నుండి వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. బిరేశ్వర్ముడి, మాల్యశ్రీ వారియంటల్ కాలేజి విద్యార్థిని కుమారి పోలుకూచి రూన్సీ లక్ష్మీబాయికి సాహిత్య, మీమాంసా శాస్త్రాలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు, కొట్టాయం సంస్కృత విద్యాపీఠ విద్యార్థి చంద్రశేఖర్‌కు వేదాంత శాస్త్రంలో బ్రథమస్థానం లభించినవి. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు వరుసగా బంగారు, వెండి, రాగి పతకాలతో బాటు నగదు, యోగ్యతా పత్రాలు బహూకరింపబడ్డాయి. అన్నిటి కంటే ఎక్కువ బహుమతులు గెల్చుకొని రోలింగ్ షీల్డ్ సాధించిన కర్ణాటక రాష్ట్రానికి ప్రథమస్థానం, ఆంధ్ర ప్రదేశ్‌కు ద్వితీయస్థానం లభించింది.

ఏ. రాధాకృష్ణశర్మ, ప్రిన్సిపల్, మాల్యశ్రీ వారియంటల్ కాలేజి, కిల్లేశ్వరమూడి.

బాబాలకి సవాల్

ఆర్యా, ఇటీవల ఎ. టి. కపూర్, స్వామి నాథన్, పిల్లా తమ పరివారములతో కొన్ని ముఖ్య కేంద్రములలో ప్రదర్శనిచ్చటం అందరికి తెలిసిన విషయమె! కేవలం పేరువాదంతో నేటి బాబాల బందారం, అమ్మల మహిమ్మ అందరికి తెలియబేశారు. నేటి బాబాలు చేసే మహత్మ్యాలు నేటితరాంచి విభూతిని తెప్పించుట, బిందెలోంచి విభూతిని రెప్పించుట, పాటి నుంచి విగ్రహం తెప్పించుట మున్నగు ప్రక్రియలను ప్రేక్షకుల ముందు చేసి చూపించారు. ఇది మ్యాజిక్ అని, మహిమ కాదని వారు చెబుతున్నారు. అసాధారణ మునకు తప్పనేని ప్రక్రియలలో నేటి బాబాలు చేసే ప్రక్రియలు చేసి చూపితే లక్ష రూపాయలు బహుమతిగా ఇస్తామని ఎ. టి. కపూర్ సవాల్ చేశారు. సవాలుకు ప్రతి సవాలు చేసేందుకు ఆంధ్రదేశంలో ఉన్న బాబాలు ఎవ్వరు ముందుకు రాకపోవటం చాలా విచారకరం. సవాల్ చేయక పిరంత దొంగ బాబాలని చిత్రీకరించుకోవటానికి మిక్కిలి ఎక్కువ అవకాశము కలుగుతూ ఉంది. పాము కాటుకు, తేలు కాటుకు మంత్రాలు, చేతబడి, దియ్యాలు పట్టటం మున్నగు ప్రక్రియలు శాస్త్రీయంగా నిరూపించే వారికి లక్ష రూపాయలు బహుమానమని ప్రకటించి ఉన్నారు. కాని ఫోన్ ద్వారా పాము కాటుకు మంత్రం చేసేవారు ఏమీ మాట్లాడకుండా కూర్చొని ఉన్నారు. దయ్యాలతో మాట్లాడుతూ లక్షిస్తాల్ ఎందుకు సవాల్ చేయలేదు? సవాల్ చేసే ధైర్యం లేదా? లేక వీళ్లు కూడా మ్యాజిక్ చేస్తున్నారా? అతిగా ప్రచారం చేసే బాబాల భక్తులు తమ గురువులకు తెప్పించకోలేదా? మహాత్ములు గమత్తులు, చేసే నేటి బాబాలతో సహా అందరిని సత్యమునకు నిలబడమని కోరుతున్నాను. సవాల్ చేసి నిరూపించుకోలేకపోతే వీరంతా చేసేది "హాంబగ్".

సి. శివప్రసాద్, భటి ప్రోలు.

టైమ్‌లు మార్చాలి

ఆర్యా, నవంబరు ఒకటవ తేదీనుండి అమలులోకి వచ్చిన క్రొత్త టైట్టేబిల్ విజయవాడ—గుంటూరు మధ్య ప్రయాణికులకు నిరాశాజనకంగా ఈ క్రింది కారణముల వలన ఉన్నది:

1. కొత్త టేబిల్ ప్రకారం వెం. 488 పసింజరు విజయవాడలో రాత్రి 9.15 గం. లకు బయలుదేరి గుంటూరు 10.15 గం. లకు చేరుచున్నది. కనుక వెం. 227 గడగ్ పసింజరును అందుకొనుట వీలు లేకున్నది.

2. విజయవాడ నుండి వెం. 488 రాత్రి 9.15 గం. లకు, వెంటనే తిరుమల ఎక్స్‌ప్రెస్ 9.30 గం. లకు బయలుదేరి ఉండునని ఉండుటచే 15 ని. ల వ్యవధిలో రెండు బండ్లు కృష్ణా కెనాల్ మీదుగా పోవలసి వచ్చుట కష్టసాధ్యము. అందుచే ఏదో ఒకటి తప్పనిసరిగా అంస్యమగుచున్నది.

3. గుంటూరు మోటర్ గేజి బండ్లకు గమ్యస్థానమును గమక అన్ని మోటరు గేజి బండ్లకు విజయవాడనుండి నువ్వు పనింజరు బండ్లు అయికొనుటగాను చేయవలసు.

4. ఉదయం 10.10 గం. లకు బయలుదేరు వెం. 476 రైలు తరువాత సాయంత్రం 5.45 ని. లకు బయలు దేరు 500 వెం. వరకు రైలు లేదు.

5. సా. 5.30 గం. లకు గుంటూరు వద్ద వెం. 225కు గాని, గుంటూరు నుండి మాచర్ల పోవు వెం. 259కు గాని అందు బండ్లు విజయవాడ నుండి లేవు.

పై లోపములు వెంటనే సవరిస్తూ వెం. 488ను పూర్వ కాలములో నడుపుతూ, రద్దుకు వించిన రెండు పసింజరు బండ్లను పునరుద్ధరిస్తూ విజయవాడ—గుంటూరు—రేపాలి మధ్య కనీసము 2 గం. ం కొకసారి నడుపు సర్క్యులర్ రైలుమలని ఇరు వైపులకు ఏర్పాటుచేయుటకలగును.

ఎస్. కె. వి. శర్మ, కార్యదర్శి, మంగళగిరి రైల్, బస్ పసింజర్స్ ఎసోసియేషన్, మంగళగిరి.

ఫయిర్ ఇంజన్ కావాలి

ఆర్యా, ఉయ్యూరులో చెరుకు సీజను ప్రారంభమయినది. చెరుకు ఆకులు పేదలు తమ పశువులకై వేసుకుంటారు. ప్రతి సంవత్సరం అగ్నిప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. అగ్నిప్రమాదాలు జరిగితే 20 పైళ్లలో ఉన్న విజయవాడ కాని 24 పైళ్లలో ఉన్న మచిలీపట్నం కాని, 19 పైళ్లలో ఉన్న గుడివాడ నుండి కాని ఫైర్ ఇంజనులు రావాలి. అయ్యే వచ్చే వరకు అమావాస్య అగుచుందా? ఫయిర్ ఇంజనుకు ప్రయత్నించవలసినది పంచాయితీని, ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

శివరామచంద్రి, జర్నలిస్టు, ఉయ్యూరు.

రికార్డుల ధరలు

ఆర్యా, నేను మొదటి సం. బి. ఎస్. సి. చదువుచున్నాను. నేను ఇంటర్మీడియట్ ఉన్నప్పుడు ఫిజికల్ సైన్సెస్ రికార్డులు ఒక్కొక్కటి రు. 4.50 లకే లభించుచుండేవి. ఇప్పుడు ఒక్కొక్క రికార్డు రూ. 10 అమ్మబడుచున్నవి. ఇప్పుడు 200 పేజీల నోట్స్ రూ. కే పుస్తకములు షాపులలో ప్రభుత్వంవారు అమ్మించుచున్నారు. అటే రికార్డు పుస్తకములు కూడా విద్యార్థులకు అమిగిన ధరలకు లభించునటుల చేయుచునని ప్రభుత్వం వారిని ప్రార్థించుచున్నాను.

బి. నాగభూషణరావు, మొదటి బి. ఎస్‌సి., (బి. పి. సి.), వి. ఆర్. కాలేజి, నెల్లూరు.

ఇలూరు ఇబ్బందులు

ఆర్యా, ఇల్లూరులో పెద్ద. వారికోసం నిర్మించిన కాలనీలో ఇంకా కరెంటుదీపాలు లేవు. ఇక్కడి జాని పరిస్థితి దారుణం. ఇల్లూరులో క్రాసింగులకి (నలవారికి) 12 గంటల పనికి రు 4 కన్నా దొరకటం లేదు.

కోటఆనందరావు, ఇతరులు, ఇల్లూరు, మధిర తాలూకా (ఖ. జి).

రైతులకు సలహాలు

రబీ పరిని అంటే రాబి పరిని సాగుచేసే ప్రాంతాలలో ఈ పైరుకు ఎరువులు వాడకం విషయంలో తగిన శ్రద్ధ వహించాలి. ఈ పైరుకు సాధారణంగా దమ్ములోనే కొంత భాగం రసాయనిక ఎరువులను వేసే అలవాటుంది. ఈ ఎరువులను చాలా ప్రాంతాలలో నూటి ఎరువుల రూపంగా వాడుతున్నారు. అందులోనూ కొన్ని ప్రాంతాలలో కేవలం నత్రజని ఎరువుల వాడకం ఎక్కువగావున్నది. ఈ సందర్భంలో పరి పండించే రైతులు ముఖ్యంగా గమనించవలసిన విషయం ఏమిటంటే: — నత్రజనిలోబాటు భాస్వరం, పొటాష్ ధాతువులు కూడ రైతుకు ఎంతో అవసరం. కాబట్టి కేవలం నత్రజని ఎరువునే గాక భాస్వరం పొటాష్ ఎరువులను కూడ ఈ పైరుకు వాడటం అవసరం. అయితే ఈ ఎరువుల వాడకం భూసార పరీక్షాఫలితాలనుబట్టి నాడటం లాభదాయకంగావుంటుంది. పరి పైరుకు దమ్ములో వేయటానికి నూటి ఎరువులను బదులు సంకీర్ణ ఎరువులను వాడటం మంచిది. ఎందుకంటే ఈ సంకీర్ణ ఎరువుల్లో పైరుకు కావలసిన నత్రజని, భాస్వరం, పొటాష్ ధాతువులు మూడుకూడ ఒకేసారిగా లభ్యమవుతాయి. ఈ ఎరువులో ఈ మూడు ధాతువులను వివిధ మోతాదులలో కలిగి వుండే మార్కెట్టులో సులభంగా ఇవి లభ్యమవుతున్నాయి. నూటి ఎరువుల కంటే ఇవి తక్కువ ధరకే లభ్యమవుతున్నాయికూడ.

ఇక ఎరువులను సక్రమంగా వాడటం అనేది కూడ ముఖ్యంగా గమనించవలసిన అంశం. అంటే ఈ ఎరువులను సరైన పళ్లలో, సకాలంలో సరైన పద్ధతులో వేయటంవల్లనే ఇవి పైరుకు బాగా వినియోగ పడి తద్వారా దిగుబడులను ఎక్కువగా పొందేందుకు వీలవుతుంది.

గోధుమ పైరును సాగు చేసే చోట్ల పైరు దశను బట్టి ఇప్పుడు రెండవ సారి తడిపెట్టాలి. అంటే గోధుమ విత్తిన సుమారు నంబై ఐదు రోజులకు అంటే కణుపులు ఏర్పడేటప్పుడు పైరుకు తడి పెట్టటం అవసరం. లేదిక భూముల్లో గోధుమను వేసిన చోట్ల ఇప్పుడు రెండవ సారి పైరు మీద వేసే నత్రజని ఎరువును కూడ ఇప్పుడు వేయటం అవసరం. ఈ భూముల్లో హెక్టారుకు పదిహేను కేజీల నత్రజనిని ఇప్పుడు పైరుకు తడి పెట్టే టప్పుడు వేయాలి.

మొక్కల పెరుగుదలను బట్టి పొగతోటలో మొక్కల తలలు త్రుంచటం చేయాలి. మొక్క పెరిగి పూత ప్రారంభించిన వెంటనే తల త్రుంచినట్లయితే ఆకు నాణ్యత పెరుగుతుంది. తలలు త్రుంచిన తరువాత ఆకుల చంకలలో పిలకలు రావటం ప్రారంభమవుతుంది. ఈ పిలకలను తరచు తీసివేస్తుంటేనే గాని తలలు త్రుంచిన ఫలితం లభించదు. (ప్ర. స. శా.)

భారీమొత్తంలో ప్రభుత్వాన్ని మోసగించినముఠా

సోవియట్ కోర్టుచే ఐదుగురికి మరణశిక్ష

మాస్కో, డిసెంబరు 29: ఒక క్యానింగ్ ఫ్యాక్టరీకి చేరాల్సిన టన్నుల కూరగాయలను సప్లయి చేసేందుకు మోసపు పత్రాలను సృష్టించి ప్రభుత్వాన్ని 90 లక్షల రూబులు (సుమారు 60 లక్షల స్టెర్లింగులు)మేరకు మోసగించినందుకు ఒక సోవియట్ కోర్టు అయిదుగురు— అంతా ఆజర్‌బైజాన్ రాష్ట్రానికి చెందినవారు—వ్యక్తులకు "ఫైరింగ్ స్క్వాడ్" చేత కాల్చి చంపివేయబడేట్లుగా మరణ శిక్ష విధించింది. వివరణ 18 వేలు సాగింది. అక్కడి "బాకిన్‌స్కిరబోష్" అనే వార్తాపత్రిక ఎడిషన్‌లో ఇది ప్రచురించబడింది. మాస్కోకు యీ ఎడిషన్ కడదిన వారాంతంలో చేరింది.

మరో 59 మందికి ఆజర్‌బైజాన్ సుప్రీం కోర్టు, కఠినమైన శిక్షలు విధించింది.

ఆ కూరగాయలు వాస్తవానికి అసలు లేనే లేవు. ఈ దగాకోరులో ముఖ్య పాత్ర వహించింది లెంకారన్‌లో వున్న ఒక క్యానింగ్ ఫ్యాక్టరీ చీఫ్ అకౌంటెంటు. మరణశిక్ష వేయబడిన మిగిలినవ్యక్తులు, ఆ ప్రాంతంలో వనస్పతి వ్యవసాయక్షేత్రాల వ్యవహారాలను చూచే వారూ, ఫ్యాక్టరీలోని కూరగాయల కొనుగోలు విభాగంలో పనిచేసేవారు.

1966 నుంచి 1970 వరకూ అసలు ఎక్కడా లేనటువంటి వేలాది టన్నులకూరగాయల సప్లయికి సంబంధించిన మోసపు పత్రాలు తయారీ వార్తా చేశారని ఆ పత్రిక తెలియజేసింది.

దేవరకద్రలో వ్యవసాయ సేవాకేంద్రానికి ప్రారంభోత్సవం

దేవరకద్ర, (మహబూబ్‌నగర్ జిల్లా), డిసెంబరు 30: మహబూబ్‌నగర్ జిల్లా ఆత్మకూరు తాలూకాకు చెందిన దేవరకద్రలో నిరుద్యోగులైన విద్యావంతులకు ఉపాధి కల్పించు పథకము క్రింద ప్రారంభింపబడిన "కిసాన్ ఆగ్రో సర్వీస్ సెంటర్" (కిసాన్ వ్యవసాయ సేవా కేంద్రము) నకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ పరిశ్రమల సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎం. నారాయణరెడ్డి ప్రారంభోత్సవము చేశారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు రాష్ట్రభారీ గ్రామోద్యోగ మండలి అధ్యక్షులు శ్రీ కె. కె. రెడ్డి సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు సి. నర్సిరెడ్డి (యం. యల్. సి.) యస్. నర్సింహా రెడ్డి, (పంచాయతి సమితి అధ్యక్షులు) శ్రీ కె. వెంకటేశ్వర రావు, యస్. జగదీశ్వర్ రెడ్డి, (జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శులు) బి. నర్సింహారెడ్డి, (కోయిల్ సాగర్ ఆయకట్ దారుల సంఘాధ్యక్షులు) శ్రీ జయరాం, (స్థానిక స్టేట్ బాంక్ మేనేజరు) ప్రసంగించారు.

నిజాం సాగర్ ఆయకట్‌దారుల సంఘాధ్యక్షుడు శ్రీ ఎం. నారాయణరెడ్డిని కోయిల్ సాగర్ ఆయకట్‌దారుల సంఘ కార్యదర్శి శ్రీ డి. రాజేశ్వరరావు సన్మానించారు.

రాయలసీమ జిల్లాల సత్వర అభివృద్ధికి ఏటా రు. 12 కోట్లు

కడప, డిశంబరు 30: ఆరు సూత్రాల పథకం, అనావృష్టి ప్రాంతాల కార్యక్రమం క్రింద రాయల సీమ సత్వరాభి వృద్ధికి రాయల సీమ జిల్లాలకు ఏటా పన్నెండుకోట్ల రూపాయలు ఇవ్వబడుతున్నట్లు రాయలసీమ అభివృద్ధి సంఘాధ్యక్షుడు శ్రీ కె. బి. నరసన్న సిద్ధపటంలో జిల్లా సహకార సెంట్రల్ బాంకు 9వ శాఖకు ప్రారంభోత్సవం జరుపుతూ తెల్పారు. ఈ పథకాలు రాయల సీమ అర్థికాభివృద్ధిలో ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలు, గ్రామీణ విద్యుదీకరణ, సకుగణాభివృద్ధి, గ్రామాలకు త్రాగే నీటి సప్లయ్, బలహీన వర్గాలకు ఆర్థిక సహాయం ఇచ్చే పథకాల విషయంలో కొత్త ఘట్టాన్ని తెచ్చిపెట్టగలవని ఆయన చెప్పారు.

సిద్ధపటం తాలూకాకు అనావృష్టి ప్రాంతాల కార్యక్రమ ప్రయోజనాలను విస్తరింప జేయాలన్న కోర్కెను గూర్చి ప్రస్తావించి ఆరు సూత్రాల పథకం క్రింద ఆర్థిక సహాయం ఇవ్వబడే వెనుకబడిన తాలూకాల జాబితాలో సిద్ధవటం ఈ వరకే చేర్చబడిందని, ఈ తాలూకాకు అనావృష్టి ప్రాంతాల కార్యక్రమ ప్రయోజనాలను కూడా భారత ప్రభుత్వం విస్తరింపజేసేట్లు తాను త్రీవంగా కృషి చేయగలనని ఆయన తెలియజేశారు. ఆలోగా ఆరు సూత్రాల పథకం క్రింద మరికొంత సొమ్మును కేటాయించాలని తాను జిల్లా కలెక్టరును కోరానని శ్రీ నరసన్న తెల్పారు. భారత గ్రామీణ విద్యుదీకరణ సంస్థ సిద్ధపటం ప్రాంతంలో గ్రామీణ విద్యుదీకరణకు క్లస్టర్ పథకాన్ని నిర్వహించేట్లు చూడటానికి కూడా ఆయన వాగ్దానం ఇచ్చారు.

కలెక్టరు శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రారంభంలో సెంట్రల్ బాంకు అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. శేషారెడ్డి స్వాగతిని సమర్పించారు.

శ్రీ జి. రంగారెడ్డి, ఎం. ఎల్. ఏ., శ్రీ బెంచిరెడ్డి (సమితి అధ్యక్షుడు) ప్రసంగిస్తూ నందిపల్లి రిగేషన్ పథకాన్ని, ఉర్దిమడుగు చెరువును అనావృష్టి ప్రాంత కార్యక్రమంలో చేర్చాలని, సిద్ధవటం కోటలో సెంట్రల్ జైలును ఏర్పాటు చేయించడానికి కృషి చేయాలని శ్రీ నరసన్నను కోరారు. సిద్ధవటంలో కార్డు బోర్డు ఉత్పత్తి ఫాక్టరీని నెలకొల్పాలని కూడా వారు కోరారు.

తర్వాత శ్రీ నరసన్న జ్యోతి (గ్రామంలో గిరిజనుల కాలనీలో వీధి దీపాలకు ప్రారంభోత్సవం చేస్తూ, ఇరవై ఆంశాల ఆర్థిక కార్యక్రమంలో పారిజన, గిరిజనవాడల విద్యుదీకరణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వబడుతున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మండలి సూపరింటెండెంటు ఇంజనీరు శ్రీ టి. ఎస్. గోపాలకృష్ణ, ప్రసంగించారు. కలెక్టరు శ్రీ సంజీవరెడ్డి, అధ్యక్షత వహించారు. శ్రీ జి. రంగారెడ్డి, శ్రీ బెంచిరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. (స్వ.వి.)

సిక్కిం కాంగ్రెసు నిర్ణయం

కె. ఎం. నగర్, డిశంబరు 30: భారత జాతీయ కాంగ్రెసు అంతర్భాగంగా వుండడానికి సిక్కిం కాంగ్రెసు నిన్న లాంఛనంగా నిర్ణయం చేసింది. సిక్కిం ప్రజల దేశ రాజకీయ, ఆర్థిక సామాజిక జీవనస్రవంతిలో పాల్గొనడానికి వీలుగా ఈ నిర్ణయం జరిగింది.

కాంగ్రెసు సమావేశములకు హాజరైన 58 మంది సభ్యులగల ప్రతినిధివర్గం ఈ నిర్ణయం తీసుకున్నది. సమావేశానికి సిక్కిం ముఖ్యమంత్రి శ్రీ బోర్డి ఆధ్యక్షత వహించారు. కొంతకాలపు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దారువాలా పాల్గొన్నారు. శ్రీయుతులు నీలిభంగా మళ్ళీబండిని చేసినదీ పతాక సన్నివేశంలో తెలుస్తుంది. కారుణ్యాన్ని, కాఠిన్యాన్ని అవరిగా ప్రదర్శించి ప్రేక్షకులను ప్రశంసలందుకున్న శివాజీగణేశన్ తోపాటు, శారద, సాండర్‌రాజన్, విజయనిర్మల, ప్రభృతులు ఇతర ముఖ్యపాత్రలను పోషించారు. శివాజీగణేశన్ పాత్రకు జగ్గయ్య తన కంఠం కంటాన్ని ఎరువిచ్చి మరింత శోభ చేకూర్చారు. మాటలు, పాటలు రాజశ్రీ కూర్చగా, ఎం. ఎస్. విశ్వనాథం సంగీతసారథ్యం నిర్వహించారు. పి. మాధవన్ దర్శకత్వంలో ఎం. ఎ. రెడ్డి నిర్మించిన ఈ చిత్రం త్రిపిలిప్స్ ద్వారా విడుదలయింది. —గాంధి

చిత్రవిచిత్రం

'ఎందుకోసమో ఈ కట్టడి'!

అందమందాలు ప్రభుకు అమితంగా ప్రేమించు రాజాబాబు, సర్వజ్ఞారాయుణ, చంద్రమోహన్, తుల్‌బాబు. ప్రభ అందంలోనూ మనుషుగా మాట్లాడుతూ మారినట్లు పేరెత్తుందని ఎవరికి వారే రోయలు కట్టుకొనగా, గారి పేరట్లో నిహరిస్తూ, నుప్పుల్లో తేలిపోతూ, పునికినే మార్చిపోసుగారు ల గల్గురు.

ఒకసారి ప్రభ అద్దం ముందు నిలబడి బొట్టు పెట్టుకుంటుంది. పొరబాటున వెయ్యి బారి అద్దం క్రిందపడుతుంది. అంతవరకూ

ప్రభదుభారవిందాన్నేరవేకదృష్టితోచూస్తున్న రాజాబాబు, చంద్రమోహన్ క్రిందపడ్డ అద్దాన్ని విచిత్రక, ఏదో కొంపమునిగినట్టు, 'ఏమైంది, ఏమైంది'అంటూ ప్రభదుట్టూ తిరగసాగారు. అదిగమనించిన శరత్‌బాబు, 'ఏమీకాలేదు' మీరు నోరుమూసుకుని వెళ్ళండి, అన్నాడు. స్టేహితుడి మాటను కట్టుబడిన ఇద్దరూ వెంటనే ఒకరిచేత్తో మరొకరి నోరు మూసుకున్నారు. శరత్ ఏంచేస్తాడోఅని గుడ్లప్పగించి అలాగే చూడసాగారు ఇద్దరూ. అద్దం జారిపడ్డదానికి ఎంత రాద్ధాంతం చేసారో తెలిసింది మనకు.

ఈ పొస్తరన సన్నివేశం రమాప్రభ సమర్పించు కరుణాచిత్రవారి "ఎంత ఇల్లు—సంతగోల" చిత్రంలోనిది. పి. లక్ష్మీదీపక్ దర్శకత్వంలో నిర్వహిస్తున్న ఈ చిత్రం త్రిభవరిలో తారకరామాద్వారా విడుదలవుతుందని ఆ చిత్ర నిర్మాణ నిర్వాహకుడు దయానంద్ చెప్పారు. కమలాకరరావు, ఆనంద్‌లు ఈ చిత్రానికి నిర్మాతలు.

--శ్రీనివాస్.

"ఇంట్లోవుంటే మా ఆవిడ సినిమాకెళ్దాం సినిమాకెళ్దాం అని నా ప్రాణం తీస్తుంది!"

చిత్రసమీక్ష

పెద్దమనిషి

చర్చిలో గంటలు కొడుతూ, అక్కడే 'ఫాదర్' అర్థరణలో చెరిగిన మొరటువనిషి 'ఆంతోని'. మనిషి మంచివాడే అయినా, అగ్రహం వస్తే ఒళ్ళు మరచిపోయే ఆంతోని జీవితలక్ష్యం తన ఒక్కగానొక

ఖమ్మంలో ఒక చర్మకారునికి హైదరాబాద్ స్టేట్ బాంక్ మంజూరుచేసిన ఋణాన్ని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అందచేశారు.

కాకి లేరు రిజర్వాయర్‌కు ఆనెం వెంకటరెడ్డి శంకుస్థాపన

జూన్పాడు, డిశంబరు 30: ఇక్కడ గుప్తధనాన్ని వెల్లడి చేసే పథకం క్రింద చెక్కులు లేక బాండు డ్రాఫ్టులలో పాటు డిక్లరేషన్ల సంపాత నాటిని స్వీకరించడం జరుగుతుండగ కేంద్రప్రభుత్వం ప్రకటించింది.

అయితే చెక్కులు లేక డ్రాఫ్టులు వెల్లని పక్షంలో ఆర్డినెన్సు క్రింద ఆ డిక్లరేషను చెల్లదని, ఒకవంటి డిక్లరేషను సమర్పించే వారు ఆర్డినెన్సుక్రింద ఇవ్వబడే క్షమా భిక్షక అర్హులు కారని స్పష్టం చేయబడింది.

డిక్లరేషనులో ఇవ్వబడిన సమాచారాన్ని అవసరమైన ఏ దర్యాప్తులోనైనా ఉపయోగించుకోవచ్చునని ఆర్థిక మంత్రిత్వశాఖ తన ప్రకటనలో తెల్పింది.

ఈ పథకంక్రింద ఆంధ్రప్రదేశ్‌లో ఇంతవరకు ఏదురోట్ల రూపాయలకుసైగా గుప్త ఆదాయం, గుప్త సంపద వెల్లడిచేయబడినట్లు, దీని పెద్దరాజాబాబుగా అదాయం పన్ను కమీషనర్ శ్రీ కె. అమరారావు శ్రీ ఎస్. సుబ్బారావు తెల్పారు.

కాకిలేరు ఈ పథకానికి గడువు తీరిపోతుంది. గడువు తీరేనాటికి గ్రామంలో వెల్లడి చేయబడే గుప్తధనం రు. 10కోట్లు దాటిపోతుందని అనుకుంటున్నట్లు వారు చెప్పారు.

ఆదాయం పన్ను కార్యాలయాలవద్దకు గుప్తధనం వెల్లడి చేసేవారు అధికసంఖ్యలో వస్తున్నారు. 28వ తేదీన ఒకే రోజులో 327 మంది స్వచ్ఛందంగా గుప్తధనాన్ని వెల్లడి చేశారు.

'ప్రజలు వర్ధిల్లాలి:' కాంగ్రెసువారికి ప్రధాని నినాదం

కె.ఎం. నగర్, డిసెంబర్ 30: ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న కాంగ్రెసు విషయ నిర్ణయ సంఘంలో మాటాడుతూ "వర్ధిల్లాలి" అనే నినాదాన్ని కాంగ్రెసువారు ఇవ్వదలచుకుంటే ఇబ్బందులను లెక్కచేయకుండా పార్టీకి అండగానిలుస్తూ వచ్చిన పేద ప్రజల గురించే ఇవ్వాలని కోరారు.

తమ ప్రసంగాన్ని ప్రతినిధులు హర్షధ్వానాలతో మెచ్చుకుంటూ వుండగా మధ్యలో ఆపి ఆమె ఆ విధంగా అన్నారు. "భారత ప్రజలు గొప్పవారు. మనం వారికి సేవ చేసేందుకే వున్నాము. ప్రజలపట్ల సేవాభావాన్ని విస్మరించిన రోజున మనంఅట్టడుగున పడిపోతాం" అన్నారు.

భోజనశాలకు సతీసమేతంగా సంజయ్ గాంధీ రాక

కె. ఎం. నగర్, డిసెంబర్ 30: శ్రీ సంజయ్ గాంధి, ఆయన భార్య శ్రీమతి మేనక నిన్న ఇక్కడ ఎ. ఐ. సి. సి. సభ్యులు ఇతరులు భోజనాలు చేస్తుండగా అనుకోకుండా భోజనశాలకు వచ్చి చూశారు.

ఇద్దరూ ఒక బల్లపై కూర్చొని ఆకులో అన్నం, పప్పు వేయించుకుని మిగతా ప్రతినిధులతోపాటే భోజనం చేశారు చపాతీలు కూరలతో పాటు చివరలో తియ్యని హల్వా సేవించారు.

"కాంగ్రెసు చరిత్ర" డాక్యుమెంటరీ

కె.ఎం. నగర్, డిసెంబర్ 30: ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న నిక్కడ ఒక సినిమాహాలులో "అ.భా.కాం, సంఘం చరిత్ర" డాక్యుమెంటరీని చూశారు. అది గంటసేపు చూపబడింది.

ఆమె వెంట కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బారువా, కేంద్రమంత్రులు, కాంగ్రెసు నాయకులు కూడా వచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కాయ్యడగూడెంలో రు. 42 వేల ఖర్చుతో నిర్మించిన ఏబావుల పైప్రభాలను సాగునీటిపారుదల శాఖామంత్రి శ్రీ ఎస్. వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. శ్రీ వెంగళరావు ప్రక్కన వున్నారు.

విశ్వవిద్యాలయ అథ్లెటిక్స్‌లో కేరళ మహిళ క్రొత్త రికార్డు

హైదరాబాద్, డిసెంబరు 30: ఇక్కడ జరుగుతున్న అంతర్ విశ్వ విద్యాలయ అథ్లెటిక్ పోటీలలో కేరళకు చెందిన ఉషా కుమారి పోల్‌వాల్ట్‌లో క్రొత్త రికార్డు సాధించారు. ఈమె 3.85 మీ. ఎత్తు ఎగిరారు. నిన్న జరిగిన పోటీల ఫలితాలు: పురుషులు: (1) పోల్‌వాల్ట్: సతీష్ కుమార్ (కాలికట్) ప్రథమ, మాధిప్రసాద్ (కేరళ) ద్వితీయ, వాసురాజన్ (మధుర), తృతీయ స్థానములు సాధించారు.

(1) 4+400 మీ. పరుగు మహిళలు: కేరళ ప్రథమస్థానం. పి. పి. ఎల్సికుట్టి (కేరళ) 4 ని. 016 సెకన్లలో ఈ దూరం పరుగెత్తి క్రొత్త రికార్డు సాధించింది. జస్టిమా జోసఫ్, ఫిల్‌మాన్ మాత్యూ, కె. యం. సిలీన్.

2. ఉత్తమ్‌రాజపుత్ (పంజాబి), రెండవ స్థానం: 1. ప్రమీలకుమారి 2. జస్‌బిందర్ సాధి 3. అశుబాల.

3. బొంబాయి—మూడవ స్థానం: 1. సులేఖసెలే. 2. బి. డి. లాయ్ 3. ఆండేన ఆంధ్రదే 4. ఆంగ్జెన్‌జోన్స్.

4. జాబలిల్ : పురుషులు 1. ఎ. ఎస్. గొండియా (మహారాష్ట్ర) 2. పి.జి. హన్నూల్ (కాలికట్) 3. జస్వంతసింగ్ (గురునానక్) 4. పి. కె. బక్షి (బుర్‌ద్వాన్) 5. కేవల్‌కిషన్ (పంజాబ్) 6. సునిల్ కుమార్‌సెట్టి (మైసూర్.)

5. 100 మీ. పరుగు: 1. కె. రాజనాథన్ (అన్నామలై), 2. రామ్‌కుమార్ (ఢిల్లీ), నార్బుల్ సల్దాన (మైసూర్) అల్. బి. షటీగ్ (శివాజి.)

6. 20 కి. మీ. పరుగు: 1. రోష్‌కిషన్ (పంజాబి) 2. రోషన్‌లాల్ (కురుక్షేత్ర) 3. దర్శన్‌సింగ్ (గురునానక్) 4. గుర్మీత్‌సింగ్ (శివాజి) 5. మెహబూబ్ సింగ్ (ఢిల్లీ) 6. శామ్యుల్ ఎడ్వర్డ్ (మద్రాసు)

7. 100 మీ. పరుగు మహిళలు: 1. ఉషారాణి మిశ్రా (ఉత్కల్) 2. కె. ఎం. సిలీన్ (కేరళ) 3. సులేఖమూలె (బొంబాయి) 4. పర్వీన్ సెహగల్ (కురుక్షేత్ర) 5. జస్వీర్‌రాయ్ (పంజాబి) 6. మేరికుట్టి మాత్యూ (కాలికట్).

800 మీ. పురుషులు: 1. గురుచరన్‌సింగ్ (పంజాబ్), 2. హరగోబింద్ సింగ్ (హర్యానా వ్యవసాయ విశ్వవిద్యాలయం) 3. ఎ. రాజన్ (అన్నామలై) 4. కె. సారంగపాణి (ఉస్మానియా) 5. బహదూర్‌సింగ్ (పంజాబి) 6. రామచంద్ర (మైసూర్)

400 మీ. హర్డిల్స్: 1. మంజిత్‌సింగ్ (గురునానక్) 2. హెహన్ హెన్రా (సుజాతు) 3. డి. సర్కారి (బొంబాయి) 4. రాం ప్రతాప్ (పంజాబి) 5. బసంత్‌కింగ్ (పంజాబి) 6. పి. వి. కామరాజు (మధురై) 7. ఆర్. నెల్సన్ మాన్సె (మధురై.)

జాతీయ వాలీబాల్‌లో చండీగడ్‌పై ఆంధ్ర విజయం

తిరువిరాపల్లి, డిసెంబర్ 28: తిరువారంబూర్‌లో జరుగుతున్న జాతీయ వాలీబాల్ పోటీలలో నేడు ఆంధ్రప్రదేశ్ పురుషుల జట్టు—చండీగడ్‌పై 15—10, 15—7, 15—8 స్కోర్‌తో విజయం సాధించారు. మిగతా పోటీల ఫలితాలు: గ్రూపు ఎ: హర్యానా—ఉత్తర ప్రదేశ్‌పై 15—6, 6—15, 6—15, 15—13 15—8స్కోర్‌తోపోరించింది. పోస్టల్ అండ్ టెలిగ్రాఫ్—గోవాపై 15—5,15—12, 15—8 స్కోర్‌తో విజయం సాధించింది. గ్రూపు బి: ఆంధ్రప్రదేశ్—చండీగడ్‌పై 15—10, 15—7, 15—8 స్కోర్‌తో గెలుపొందింది. కేరళ—సెంట్రల్ సెక్రటేరియట్‌పై 15—7,15—8, 15—10 స్కోర్‌తో పోరించింది. తమిళనాడు—రాజస్థాన్‌పై 15—5, 16—14, 15—9 స్కోర్‌తో విజయం సాధించింది. గ్రూపు సి: పశ్చిమబెంగాల్—పాండిచ్చేరిని 15—5, 15—3, 15—5 స్కోర్‌తో పోరించింది. మహిళలు: గ్రూపు ఎ: కేరళ పంజాబ్‌పై 15—4, 15—1, 15—4 స్కోర్‌తో ఘన విజయం సాధించింది. మహారాష్ట్ర—మధ్యప్రదేశ్‌పై 15—4, 15—4, 15—4, 15—3 స్కోర్‌తో పోరించింది. గ్రూపు బి: తమిళనాడు—గోవాపై 15—2, 15—0, 15—5 స్కోర్‌తో విజయం సాధించారు. గ్రూపు సి: మైసూర్—మహారాష్ట్రపై 15—12, 17—15, 15—6స్కోర్‌తో గెలుపొందింది.

కమల్‌టాఫ్ మహిళల ఫుట్‌బాల్ పోటీలు

బొంబాయి, డిసెంబర్ 29: ప్రథమ అంతర్ సంవత్సర కమల్‌టాఫ్ మహిళల ఫుట్‌బాల్ పోటీలు జనవరి 3నుంచి 7వరకు నాగపూర్‌లో జరుపబడుతుందని కార్యదర్శి ఎస్. ఆర్. జైది నేడు వెల్లడించారు.

గుప్తధనం డిక్లరేషన్లతో చెక్కులు, డ్రాఫ్టులు పంపించే సౌకర్యం

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, డిసెంబరు 30:— నంది కొట్కూరు తాలూకా పొరుమంచల గ్రామం సమీపంలో కాకిలేరుపై నిర్మించబడనున్న రిజర్వాయరు చిన్నతరహా నీటిపారుదలమంత్రి శ్రీ ఆనెం వెంకటరెడ్డి నిన్న శంకుస్థాపన చేశారు.

ఈ రిజర్వాయర్ వల్ల పొరుమంచల, లింగాపురం గ్రామాలలోని 1,500 ఎకరాలకు నీటి సదుపాయం లభించగలదు. దీనికి రు. 27 లక్షల ఖర్చవుతుంది.

ఆ సందర్భంలో మంత్రి ప్రసంగిస్తూ, గడచిన 5 సంవత్సరాలలో చిన్నతరహా నీటి పారుదల పథకాలకు ఖర్చు పెట్టినది 10 కోట్లు కాగా పోయిన సంవత్సరం రు. 11 కోట్లు వ్యయపరచబడినదని, నిధులకు కొరత లేదని, కొర వాడుతున్నది మనిషి కృషి, సహకారమూ మాత్రమేనని మంత్రి అన్నారు. పెద్దప్రాజెక్టులకన్నా చిన్ననీటివనరుల పథకాల వల్ల గ్రామీణ పేద ప్రజానీకానికి ఎక్కువ మేలు నేకూరగలదని శ్రీ వెంకటరెడ్డి అన్నారు. పగడిచెర్ల, తంగడెంచ పథకం గురించి పరిశీలన జరిపించగలమని హామీ ఇచ్చారు.

ఈ సభకు శాసనసభ్యుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన తమ ప్రసంగంలో పొరుమంచల, పర్వ, మున్నూరు గ్రామాలు అత్యధికంగా ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నాయని, అందువల్ల ఆ గ్రామాల వారికి సహాయపడే కార్యక్రమాలను చేపట్టాలని కోరారు.

చిన్నతరహా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ పి. ఆర్. గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ దుర్భిక్ష బాధిత ప్రాంతాల కార్యక్రమం క్రింద రాష్ట్రానికి రు. 927 లక్షలు కేటాయించబడినదని, అందులో కర్నూలుకు రు. 242 లక్షలు లభించగలదని చెప్పారు. రు. 80 లక్షలు ఖర్చు కాగల ఏడెనిమిది పథకాలు నిర్మాణంలో వున్నాయని, సంవత్సరంలో రు. 160 లక్షలు వ్యయపరచబడుతుందని చెప్పారు.

నందికొట్కూరు సమితి అధ్యక్షుడు శ్రీ ఇ. తిమ్మారెడ్డి, శ్రీ ఏ. వెంగళరెడ్డి, శ్రీ రామచంద్రారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

అంతకుముందు శ్రీ ఎం. సుబ్బారెడ్డి స్వాగతం చెప్పారు. శ్రీ వాగిరెడ్డి వందన సమర్పణ చేశారు.

కర్నాటకలో రెండేళ్ళుగా రోజు కొక విగ్రహం చోరీ

బెంగుళూరు, డిశంబరు 29: 1974, 1975 సంవత్సరాలలో కర్నాటకలో రోజు కొక విగ్రహం చోరీ చేయబడినట్లు పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ సి. డబ్ల్యు. ఎస్. రావు నే డిక్కడ పత్రికా గోష్ఠిలో తెలిపుజేశారు.

హైందవ దేవాలయాలలో మాత్రమే కాకుండా మసీదులు, క్రైస్తవ దేవాలయాలలో కూడా చోరీలు జరిగాయి. 1975లో దేవతా విగ్రహాలు చోరీ చేయబడిన సందర్భాలు 302 ఉన్నాయని, వాటిలో 251 సందర్భాలలో రాత్రిళ్ళు తాళాలు బద్దలు కొట్టి లోపలికి ప్రవేశించి చోరీ చేయడం జరిగిందని, 33 సందర్భాలలో ఇతర పద్ధతుల ద్వారా గర్భగుడిలో ప్రవేశించడం జరిగిందని శ్రీ రావు తెల్పారు. సదరు నిమిది సందర్భాలలో దొంగలు తాము స్వయంగా గుడిలో ప్రవేశించకుండానే చోరీలు చేశారు. విగ్రహాల దొంగలలో పొరుగు రాష్ట్రాలవారు కూడా ఉన్నారు. కేరళకు చెందిన ఇద్దరు టుంకూరుజిల్లాలో సదాశివేశ్వర కాంస్య విగ్రహాలను దొంగిలించారు. వారిని ఇటీవల అరెస్టు చేశారు.

కర్నాటకలో విలువైన లాగి లీగెలను మాత్రమేకాదు అల్యూమినియంను కూడా దొంగిలిస్తున్నారని పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ తెల్పారు.

గ్రామీణ ప్రాంతాలలో జరిగే నేరాలను కనిపెట్టడానికి కర్నాటకలో లక్ష్య ఇరవై ఐదు గ్రామ రక్షణ పోలీసు బృందాలను నియమించడం జరిగిందని ఆయన చెప్పారు.

కర్నాటకలో ఆడ పోలీసులను ఎక్కువ చేస్తున్నట్లు 207 మంది ఆడ కానిస్టేబుల్స్, ఎనభైమంది హెడ్‌కానిస్టేబుల్స్, 22 మంది అసిస్టెంటు సబ్ ఇన్‌స్పెక్టర్లు, నలుగురు సబ్ ఇన్‌స్పెక్టర్లు ఉంటారన్నారు.

ఇందిరాగాంధికి పెరుగు భోజనం

కె.ఎం, నగర్, డిసెంబర్ 30: ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ యీ మధ్యాహ్నము యిక్కడ ఒక భోజనశాలకువెళ్లి ఒక బెంచిమీద కూర్చుని ఒకవిస్తరాకులో భోజనం చేశారు. ఆమెకు పెరుగన్నం వడ్డించబడింది.

శ్రీమతి గాంధి తమతో సమంగా భోజనశాలకు వచ్చి భోజనం చేసినందుకు కాంగ్రెస్ కార్యకర్తలు జయ జయ ధ్వానాలతో హర్షధ్వనులు ప్రకటించారు.

కార్మిక కమీషనర్ కార్యాలయం

హైదరాబాద్, డిసెంబరు 29: ఆంధ్రప్రదేశ్ కార్మిక కమీషనర్ కార్యాలయం కాచిగూడలోని 3—2—847 భవనానికి మార్చబడినది.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు:

దొంగల్లో మొనగాడు	శాంతి, అలంకార్
కర్ణ	దీపక్, శాస్
మానవుడు—దానవుడు	సాగర్
రామదాసు	కమల్
హనుమాన్ విజయం	ప్రభాత్, రీగల్, అంజలి
స్వర్గం—నరకం	సంగం, రాజేశ్వర్
ఈకాలం దంపతులు	సత్య
విచిత్రబంధం	నోబుల్
ఎదురులేని మనిషి	వెంకటేశ్, సారథి, జ
సోగ్గాడు	బసంత్, మీరా, చిత్రాణి, శోభన
గుణవంతుడు	సుదర్శన్—35
ముత్యాలముగ్గు	సుదర్శన్—70
తీర్పు	జగత్
బుల్లెమ్మ బుజం	బాలాజి
తోటరాముడు	సెంట్రల్
జ్యోతిష్య రహస్యం	శారద
దేవుడులాంటి మనిషి	లక్ష్మి

హిందీ:

రాజకుమార్	అప్సరా
షోలే	రామకృష్ణ—70, మహేశ్వర్, స్కైలైన్
లో ఉస్తాద్	ప్రభాత్
మేరాగామ్—మేరాదేశ్	రూప్ మహల్
మవుంటో	పాలస్
రాంపూర్ కా లక్ష్మణ్	ఆశా
ప్యాసా	జమున్,
సూరజ అవుర్ చాంద్	సుధా, అజంతా
లవ్ మ్యారేజ	అశోక్
కహానీకిసీమర్‌కీ	శేష్ మహల్
పరిణయ్	సన్‌రంగ్
ప్రతిజ్ఞ	బిజూ
సన్యాసి	రాయల్
ఉల్‌జన్	దిల్‌షాద్, ప్రశాంత్
లంకూర్	కల్పనా
ఫరార్	శ్రీకాంతి, సంగీత్
గీత్ గాతా చల్	రామకృష్ణ—35
కహతే హై ముజకో రాజా	రాజమహల్

ఇంగ్లీషు

విన్నైన్ పెయిర్	లిబర్టీ
ది సెవ్ న్ స్విచ్డ్	మినర్వా
హెల్ రైజర్స్	ప్లాజా
ది విన్‌జిన్ అండ్ ది బస్సీ	టవేరా
40 కారెట్స్	నటరాజ
కంపానెరోస్	లత
ఫోర్‌వెల్ ఫ్రెండ్	శ్రీనివాస
న్యూయార్క్ కాలింగ్	
విన్నెస్ సెప్టెంబర్	క్వీన్ థియేటర్,
ఫ్రైడర్ ఆన్ ది రైన్	డిలైట్

ఉదయంసినిమాలు

తెలుగు:

వినోదా దేవదాసు	శ్రీనివాస
దేవుడిచ్చిన భర్త	సాగర్
అప్తమిత్రులు	జగత్
మురళీ కృష్ణ	దీపక్
వెలుగు నీడలు	ప్రభాత్,
కులగోత్రాలు	బాలాజి
సర్వర్ సుందరం	రూపా
భీష్మ	సుదర్శన్—70
ఇద్దరమ్మాయిలు	సుదర్శన్—35
నేనూ మనిషినే	కమల్
ఆకాశరామన్న	రీగల్
మాయబజార్	శాంతి
భార్యాభర్తలు	సంగం
పేదరాశిపెద్దమ్మకథ	కల్పన
భలే రంగడు	ప్రకాష్

హిందీ:

క్యూయల్ రైవ్	స్కైలైన్
ఇజ్జర్	సన్‌రంగ్
లవర్	సాగర్
సుభాషస్ వీర్తయాత్ర	దిల్‌షాద్
చరిత్రా నాన్‌గాడి	అశోక్
ప్యార్‌కాలాస్తా	పిక్‌డైజ్
ధూంధ్	విక్రాంతి
తకదీర్	లిబర్టీ
దీప్‌సాల్‌బాద్	నటరాజ
విక్టోరియా 203	బసంత్
రజనిగంధ	జవ్వాద్
తప్‌పోలు	అజంతా
త్రిపురార్తి	ప్రశాంత్

ఇంగ్లీషు:

బెస్‌హర్	వెంకటేశ్
టు సర్ విత్‌లవ్	సంగీత

చేనేత వస్త్రాలకు విదేశాలలో గిరాకీ: మంత్రి కేశవులు వెల్లడి

కరీంనగర్, డిసెంబరు 30: రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి శ్రీ కె. వి. కేశవులు కరీంనగర్ జిల్లాలోని గోపాలపురం గ్రామంలో ఇటీవల నూలుగ్గల సహకార సంఘం పని చేయడానికి ప్రారంభోత్సవం చేశారు. దీని కయ్యే వ్యయం రు. 28,20,282 ఉంటుందని అంచనా. విదేశాలలో భారతదేశం తయారు చేసే వస్త్రాలకు, ముఖ్యంగా చేనేత వస్త్రాలకు మంచి గిరాకీ ఉన్నట్టు మంత్రి చెప్పారు.

విదేశాలలో రెడీమేడ్ దుస్తులకు మంచి మార్కెట్టు ఉన్నదని, అందువల్ల ప్రత్తి ఉత్పత్తిదారులు, వస్త్రాల ఉత్పత్తిదారులు ఉండడం అవసరమని ఆయన తెల్పారు. సాధ్యమైనంతవరకు దళారులకు స్వస్తి చెప్పడం మంచిదని, ఎగుమతి నిర్వహణకు విదేశాల నుండి తక్కువ వడ్డీకి రు. 200 కోట్ల ఋణాన్ని సంపాదించడానికి అవసరమని నిన్నాలని కోరుతూ రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు ఆయన చెప్పారు. ఈ ఆర్థిక సహాయంతో, కొత్త డిజైన్లను ప్రవేశపెట్టి, నాణ్యతను పెంచి పరిశ్రమను బాగా అభివృద్ధిపరచుకుని విదేశీద్రవ్యాన్ని పుష్కలంగా గడించే అవకాశం ఉన్నదని ఆయన తెల్పారు.

20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని గురించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉన్న వనరులను ఉపయోగించుకోవడానికి ఉత్సాహంతో కృషి చేయాలని తెల్పారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ వి. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఆర్. టి. సి. అధ్యక్షుడు శ్రీ పి. నరసింగరావు, పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ కృష్ణారెడ్డి, గంగాధర ప్రసంగించారు. శ్రీ బైరి లక్ష్మయ్య, సర్పంచ్ శ్రీ రామారావు స్వాగతం పల్కారు. భీంపేటపల్లి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ వెంకటరావు వందన సమర్పణ కావించారు.

ప్రారంభంలో మంత్రి మానేర్యాపురం గ్రామంలో పంచాయతీపుర్‌కు శంకుస్థాపన చేశారు. (స్వ.వి.)

నగర వార్తలు

శిక్షణ తరగతులు పరిపూర్తి

నగరంలో బర్కత్‌పురాలోని చిన్నతరహా పరిశ్రమల సేవాసంస్థ కొత్తగా పరిశ్రమలు స్థాపించ గోరే అర్హుత్సాహిక పారిశ్రామిక వేత్తలకు శిక్షణ ఇస్తున్నది. ఇలా 10వ శిక్షణ తరగతులలో చేరి శిక్షణ పూర్తి చేసిన 30 మంది అభ్యర్థులకు ఈ సంస్థ ఆవరణలో 1976 జనవరి 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు జరిగే ఉత్సవంలో ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి, వ్యవహారాల సంస్థ నియంత్రణాధికారి శ్రీ ఎస్. కె. మురళీధరరావు సర్టిఫికేట్లు ప్రదానం చేస్తారు.

శ్రీ జ్ఞానేశ్వర భక్తసమాజము

శ్రీ జ్ఞానేశ్వర భక్త సమాజము (ముషైద్‌పుర, కుషాయిగూడ, హైదరాబాద్) సర్వసభ్య సమావేశము గత ఆదివారమున ఉదయం జరిగింది.

ఈ క్రిందివారు కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవముగా ఎన్నుకొనబడ్డారు:—

శ్రీ పాట భగవాన్‌దాస్ అధ్యక్షుడు, శ్రీ పాట దయానంద్ ఉపాధ్యక్షుడు, శ్రీ పుప్పాల ప్రేమ్‌సాగర్ ప్రధాన కార్యదర్శి, ఆకుల నర్సింగ్‌రావు కోశాధికారి, రమాపంకొల్ల యాదయ్య సంయుక్తకార్యదర్శి, బండారి వెంకటేశ్వర్‌రావు సాంస్కృతిక కార్యక్రమ కార్యదర్శి, శ్రీ పాట నాగభూషణం అలంపోటీల కార్యక్రమ కార్యదర్శి.

కాచిగూడా పోస్టాఫీసు

ప్రస్తుతం జాబిలీ పోస్టాఫీసు యూబ మాన్యం క్రింద వున్న కాచిగూడా స్టేషన్ సబ్ పోస్టాఫీసును జనవరి 1నుంచి స్థాయి పెంచి హెడ్ పోస్టాఫీసుగా మార్చుతున్నారు. జాబిలీ హెడ్ పోస్టాఫీసు క్రింద వున్న 27 సబ్ పోస్టాఫీసుల అక్కవుంట్లు ఈ పోస్టాఫీసుకు జత చేశారు. నగరంలో ఇది పదవ హెడ్ పోస్టాఫీసు.

డా. ఎ. ఆర్. బాజీ

భారత ప్రభుత్వం సమాచార శాఖ ప్రిన్సిపల్ ఇంఫర్ మేషన్ ఆఫీసరు డా. ఎ. ఆర్. బాజీ ఢిల్లీనుంచి నిమాసంలో ఉదయం గం. 10—40ని. లకు రాజధానికి వస్తున్నారు. జనవరి 1వ తేదీ మధ్యాహ్నం సమావేశంలో ఆయన మద్రాసు వెళ్తారు.

నగర బైపిస్టులు స్టైనోల సంఘం

నగర స్టెనోపిస్టులు, స్టైనోల సంఘానికి 1976—77 సంవత్సరానికి ఈ క్రిందివారిని కార్యనిర్వాహకులుగా ఎన్నుకున్నారు.

శ్రీయుతులు టి. మదన్‌మోహన్‌రావు (అధ్యక్షుడు), మహ్మద్ మునీరుద్దీన్, కె. ఎం. కె. మూర్తి, కె. లక్ష్మణరావు (ఉపాధ్యక్షులు) ఆర్. బుల్లయ్య (ప్రధాన కార్యదర్శి), ఎం. లక్ష్మారెడ్డి (అర్థనైజింగ్ కార్యదర్శి) ఎస్. రామగంగారెడ్డి, ఎ. పార్థసారథి, (సహాయ ఆర్. పి. ఆర్. రాజే శరి (కార్యదర్శులు శ్రీ ఎ. శ్రీనివాసరెడ్డి (కోశాధికారి) కె. మురారి. శ్రీయుతులు కె. రాజరింగంగౌడ్, ఎ. బుచ్చయ్య, మహ్మద్ అబ్దుల్‌అజీజ్, పి. పద్మనాభరావు, పి. నరసింహాచార్, వి. సత్యనారాయణరావు, పి. అంజయ్యలు, ఎం. బిచ్చయ్య, ఎ. సుబ్రహ్మణ్యం, కె. శ్రీధరరావు (కార్యవర్గ సభ్యులు).

జాతీయ సేవాపథకం సీనియర్ యువజన అధికారి

జాతీయ సేవా పథకం ప్రాంతీయకేంద్రం సీనియర్ యువజన అధికారిగా తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ వి. వెంకట శేషయ్యను నియమించారు. పూర్వం ఈ పదవిలోనున్న మేజర్ ఎస్. వెంకట రామన్‌ను డిప్యూటీ సెక్రటరీ అధ్యక్షులుగా మద్రాసుకు పంపించారు.



ప్రముఖ రైస్‌మిలర్ శ్రీ జయరామారావు మృతి

కొత్తగూడెం, డిశంబరు 30: స్థానిక తెలంగాణా స్టీల్ ఇండస్ట్రీస్ ప్రముఖులు, ప్రముఖ రైస్ మిల్లరు శ్రీ గంపర్తి రామారావు ఈ సాయం మృతి చెందారు. ఆయన పట్ల గొప్ప సహకారంగా స్థానిక పర్యటనలు తమ రాజకీయ మిత్రుడే మీ పంతాన్ని ప్రకటించారు.

రైస్ మిల్లర్స్ అసోషియేషన్ వారు సంతాప సమావేశం జరిపి రెండు నిముషాలు మౌనం పాటించారు. శ్రీ చిత్తజ్ఞరి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కొత్తపల్లి సుబ్బారావు, సి. హెచ్. సూర్యనారాయణ, జాగర్ కిశోర్, పంచారియా, పంబా వెంకటేశం ప్రసంగించారు.

శ్రీ జయ రామారావు వయసు 52 సంవత్సరాలు. భార్య, యిద్దరు కుమారులు కలరు. (స్వ. వి.)

మాంగల్యబలం

బెంగుళూరు, డిశంబరు 30: మైసూరు జిల్లా కృష్ణ రాజనగర్ తాలూకాలోని మండగిరి గ్రామంలోఒక పల ఒక దొంగ దుర్గా పరమేశ్వరి గుడిలో ప్రవేశించి విగ్రహం పెట్టెలో ఉన్న మంగళసూత్రాన్ని తస్కరించడానికి ప్రయత్నించినప్పుడు అతడు తెలివితప్పి పడిపోయాడు. మరుసటి రోజు ఉదయం పూజారి వచ్చినప్పుడు సాయంత్రం 3 గంటల 30 నిమిషాలకు జరిగే ఉత్సవంలో ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి, వ్యవహారాల సంస్థ నియంత్రణాధికారి శ్రీ ఎస్. కె. మురళీధరరావు సర్టిఫికేట్లు ప్రదానం చేస్తారు.

రాజ్యాంగసవరణహక్కు పార్లమెంట్‌దే: డాంగే

కాన్పూరు, డిసెంబరు 31: రాజ్యాంగాన్ని సవరించే విషయంలో పార్లమెంటుకు పూర్తి హక్కు వుందనీ, అందువల్ల రాజ్యాంగాన్ని మార్చుటానికి రాజ్యాంగ పరిషత్‌ను సమావేశపరచాలనటం సహేతుకం ఎంతమాత్రం కాదనీ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే అన్నారు.

ప్రజలచే ఎన్నికైన పార్లమెంటు శాసనాలు చేయుటానికీ, మార్పులు తీసుకొనిరాటానికీ హక్కు కలిగిన స్వయం సమాధికార వ్యవస్థ అని శ్రీ డాంగే పత్రికలవారితో అన్నారు.

సోషలిజాన్ని సాధించాలని ప్రభుత్వం త్రికరణశుద్ధిగా కోరుకుంటే రాజ్యాంగం నుండి అన్ని హక్కులు తొలగించాలనీ, ప్రతిరంగంలోను ప్రకటించబడిన కార్యక్రమాల శాసనాలు అమలు జరిగేటట్లు చూచే అధికారం ప్రజచే ఎన్నికైన ప్రతినిధులకు యివ్వాలనీ ఆయన అభిప్రాయపడ్డారు.

పంజాబ్, ఢిల్లీ ప్రాంతాల బాధితులు తొలగించటానికి ప్రాథమిక చర్యగా ఈ రెండు అలాంటివనా అమలు జరుపాలనీ, రాజ్యాంగంలో నిర్దిష్టంగా త్వరలో మార్పులు చేయాలనీ ఆయన కోరారు.

అత్యవసర పరిస్థితి విపరీతం ప్రస్తావించి అది సడలింపులో తీసుకోబడిన పరిణామాలు అన్నీ ఆయన అన్నారు. సమాజవాది మితవాది ప్రతిపక్షాలనుండి దేశాన్ని రక్షించటానికి ఈ చర్య అవసరమని అన్నారు.

అధ్యక్షరంగంలో ద్రవ్యోల్బణాన్ని అరికట్టటంలోనూ, రాజకీయరంగంలో ప్రతిక్ష, ఫెడిస్ట్ శక్తుల విచ్ఛిన్నకర కార్యకలాపాలను అణచివేయటంలోనూ అత్యవసర పరిస్థితి ప్రధాన పాత్రను నిర్వహించిందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఆర్థిక పరిస్థితిని స్థిరపరచటానికి ప్రభుత్వం చేసుకున్న చర్యలు మొత్తంమీద బాగా వున్నాయని శ్రీ డాంగే అన్నారు.

బలహీనవర్గాల్లో విద్యావ్యాప్తి: మంత్రిమునుస్వామి ఉద్బోధ

నల్గొండ, డిశంబరు 30: బలహీన వర్గాల తీవ్ర పరిస్థితులను పెరుగనీయకుండా

ప్రకాశమైన బల్బ్ పేరా

తయారీలు: ఇండస్ట్రియల్ రిసెర్చికార్పొరేషన్
మదరాసు-600 041
బంగళూరు-560 003

ADWAVENRC/373 TEL

ఏజంట్లు: తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం, జిల్లాలకు. మెస్సర్స్ శ్రీ వాసవీ ట్రేడర్స్, కె. వి. ఆర్. స్వామిరోడ్, రాజమండ్రి. కృష్ణాజిల్లా: మెస్సర్స్ మురుగన్ ఏజన్సీస్, నందిపాటివారివీధి, విజయవాడ

మహిళా న్యాయవాదుల భారతీయ సమాఖ్య ఆరవ జాతీయ మహాసభలను గవర్నర్ శ్రీవోబులరెడ్డి రాజధానిలోని జాలిలీహాలులో ప్రారంభించారు.

తప్పక చూడండి!
విజయవాడ ... శ్రీనివాస్‌లో



ఎమ్ఇఐ స్టార్టర్‌లు మాత్రమే గ్యారంటీతో లభిస్తాయి!

మీఇఐ ఎమ్ఎస్‌డిడి/ఎస్‌టి 1 టాఇవ్ స్టార్టర్ ఇప్పుడు గ్యారంటితో లభిస్తుంది—భారతదేశంలో ఇలా ఇదే ప్రథమం—నమ్మకం కోసం, బాగా పనిచేసేందుకు. విపరీత నష్టాలకు దారితీసే కాలిపోవడం మరియు ట్రిప్ అవడం నుండి ఎమ్ఇఐ స్టార్టర్‌లు మీ మోటర్‌లకు రక్షణనిస్తాయి.

అమ్మకాల తర్వాత అవసరమైన సర్వీసు దేశంలో నలుమూలలా ఉచితంగా లభిస్తుంది. మీ దగ్గరలో గల డీలర్‌ను సంప్రదించండి.

గ్యారంటీ కార్డ్‌తో వున్న అసలైన ఎమ్ఇఐ స్టార్టర్‌లే కావాలని అడగండి.

GUARANTEE
MOTOR STARTER
TYPE
DATE OF PURCHASE
THE MYSORE ELECTRICAL INDUSTRIES LTD.
safest for everything in electric power control!

తయారుచేయువారు:
ది మైసూర్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్
బెంగుళూర్.
అమ్మకం మరియు సర్వీసు:
TAPCO
ఐ.ఎ.ఇ.ని. హైదరాబాద్ ప్రై. లి.,
173, 2వ అంతస్తు, ఫతేమైదాన్,
నార్త్ రోడ్, హైదరాబాద్ 500 004
(ఆం.ప్ర.)
సహాయక కార్యాలయాలు:
బొంబాయి • ఢిల్లీ • కలకత్తా
మద్రాసు • బెంగుళూరు.

Dataram-MEI-185 TEL

తెలుగు అకాడమీ పుస్తకాల సమీక్షకు విద్యావేత్తలసంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 30: తెలుగు అకాడమీ ప్రచురించిన పాఠ్యపుస్తకాలను సమీక్షించి సవరణలు చేసేందుకు ప్రముఖ విద్యావేత్తలతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నిన్న సాయంత్రం ఇక్కడ ఎ. సి. కాలేజిలో తెలుగు అకాడమీ తాలూకు వోరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ ప్రారంభోత్సవం జరుపుతూ వెల్లడించారు.

ఈ సంఘం ఆ పుస్తకాలలోని లోపాలను సరిదిద్దుతుందని పుస్తకాలను ఆదర్శప్రాయముగా ప్రచురించేందుకు తగు సిఫార్సులు చేసే అధికారం దానికి ఉంటుందని మంత్రి వివరించారు. పోస్టు గ్రాడ్యుయేట్‌స్థాయిలో చరిత్ర, రాజకీయ శాస్త్రం తెలుగులో బోధించే సదుపాయం ప్రవేశపెట్టబడినట్లు ఆయన సూచించారు.

బిల్హారిపత్రి అధ్యక్షుడు శ్రీ కాసు వెంగళరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. తెలుగు అకాడమీ డైరెక్టరు శ్రీ వెంకటస్వామి సభికులకు స్వాగతం చెప్పారు.

ఈ ప్రాంతంలోని వివిధ కళాశాలలకు చెందిన 220 మంది అధ్యాపకులు చర్చలలో పాల్గొన్నారు. సమాఖ్య సంఘం ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు చర్చలుజరుపుతుంది. సంఘాధ్యక్షుడు శ్రీ కొడారి ఆంజనేయులు, శ్రీ వి. వి. నరసింహారావు, శ్రీ బి.వి. రెడ్డి తదితర సభ్యులు సభలో పాల్గొన్నారు.

కొత్తగూడెంలో అఖిల భారత బొగ్గు గనులక్రీడోత్సవాలు

కొత్తగూడెం, డిశంబరు 30: అఖిల భారత బొగ్గు గనుల 14వ వార్షిక క్రీడోత్సవాలు కొత్తగూడెం పట్టణ కాలరీ స్టేడియం గ్రౌండ్స్‌లో జనవరి 30, 31, ఫిబ్రవరి, 1, తేదీలలో నిర్వహింపబడుతాయని బొగ్గు గనుల సంక్షేమాధికారి శ్రీ ఆర్. సి. రావ్ పత్రికా విలేకరులకు చెప్పారు.

మూడు రోజుల పాటు జరుగు ఈ ఆటలలో దాదాపు 300 మంది క్రీడాకారులు, మహిళలు, కూడా పాల్గొంటున్నారు, ఒరిస్సా, హజారీబాగ్, జారియా (బీహార్) మహారాష్ట్ర, రాణిగంజి, (ప. బెంగాల్), అస్సాం, మధ్యప్రదేశ్ మొదలగు రాష్ట్రాల బొగ్గు గనుల జట్టులు పాల్గొంటాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున సింగరేణి కాలరీల టీం పాల్గొంటుంది.

అఖిల భారత స్థాయిలో యిక్కడ క్రీడలు నిర్వహించ బడటం యిది రెండవ సారి. లోగడ 1966లో ఒకసారి యిది యిక్కడ జరిగినది. కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులకు బహుమతులంద జేస్తారు. (స్వ.వి.)

శక్కర్‌నగర్‌లో పేరోల్ సేవింగ్స్ కమిటీ

నిజామాబాదు, డిసెంబరు 30: నిజాం షుగర్ ఫాక్టరీ శక్కర్‌నగర్‌లో "పేరోల్ సేవింగ్స్ గ్రూప్"లో సభ్యత్వం నెలకొల్పడానికై ఒక ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా 400 మంది కొత్త సభ్యులతో వెలకు రూ. 5,510 లు పొదుపు వారి వారి నెలవారి వారి వారి వంతున చేయడానికి నిశ్చయించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ ఏ. ఎస్. శ్రీనివాసమూర్తి అధ్యక్షులుగా, ఒక కమిటీ స్థాపనకు నిర్ణయం కైకొనడం జరిగింది. ఈ కమిటీ నిర్వహణ భిలాయ్ ఉక్కు కర్మాగారంవద్ద నడుస్తున్న విధంగా నిర్వహించడం జరుగుతుంది. పొదుపు సంస్థ పనులు ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ తేజబహదూర్ సెహగల్ జిల్లా పొదుపు అధికారి శ్రీ పి. సామ్యుయల్ సంప్రదాయులుగా వ్యవహరిస్తారు. (స్వ. వి.)

జనవాక్యంద్వారా రాజ్యాంగంలో మార్పులు: ఎ. డి. ఎం. కె. సమర్థన

మద్రాస్, డిశంబర 30: రాజ్యాంగంలో మార్పులకు ప్రజల ఆదేశం అవసరమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చేసిన ప్రకటనను అన్నా డి.ఎం.కె. హర్షించింది.

ప్రధాని చేసిన సూచనను ప్రజాస్వామ్య పద్ధతులద్వారా రాజ్యాంగంలో మార్పులు తీసుకొని రావటానికి జనాభిప్రాయ సేకరణ జరుపాలనే ప్రతిపాదనగా అన్నా డి.ఎం.కె. జనరల్ కౌన్సిల్ ఒక తీర్మానంలో అభివర్ణించింది.

జనవాక్య సేకరణకు ఏ ఏ అంశాలను వినే దించాలనే విషయంలో పాలకపక్షం ఇతర రాజకీయపక్షాలను సంప్రతించాలని జనరల్ కౌన్సిల్ కోరింది.

తమిళనాడులోని ప్రస్తుత డి. ఎం. కె. ప్రభుత్వాన్ని దాని పదవీకాలం ముగిసిన తరువాత అంటే 1976 మార్చి తరువాత అధికారంలో కొనసాగనివ్వరాదని జనరల్ కౌన్సిల్ మరొక తీర్మానంలో కోరింది.

డిండి పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం

నల్గొండ, డిశంబరు 30: పంచాయతి రాజ్య రజతోత్సవాల సందర్భంగా దేవరకొండ సమితి అధ్యక్షులు శ్రీ పల్లా పర్వత రెడ్డి ఇటీవల డిండి గ్రామపంచాయతి నూతన భవననునకు ప్రారంభోత్సవము చేశారు.

ఈ భవన నిర్మాణమునకు రు. 9000 ఖర్చు అయినట్లు పంచాయతి అధ్యక్షులు శ్రీ పి. కృష్ణశర్మ జోషి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన బహిరంగ సభలో బి. డి. ఒ. శ్రీ యస్. ఏ. ఖాన్ ప్రభృతులు ప్రసంగించారు. గ్రామస్థుల కృషిని ప్రశంసించారు. పంచాయతీ విస్తీర్ణాధికారి శ్రీ సీతారామయ్య వందన సమర్పణతో కార్యక్రమము ముగిసినది.

నివేశనస్థలాల పంపిణీకి భువనగిరి సమితి కార్యక్రమం

భువనగిరి, డిశంబరు 30: ప్రధానమంత్రి 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమానికి సిద్ధత ప్రకటించటంకోసం యిటీవల మర్యాలలో సమావేశం జరిగింది. భువనగిరి సమితి అధ్యక్షుడు శ్రీ కె. నరసింహారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

వివిధ ఆర్థిక సహాయసంస్థల ద్వారాను, స్థానిక వాణిజ్యబాంకుల ద్వారాను, సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థలద్వారానుభువనగిరి సమితి బలహీన వర్గాల సముద్ధరణకు యింతవరకు సుమారు 13 లక్షల మేరకు ఋణాలు పంపిణీ చేయటం జరిగిందని శ్రీ నరసింహారెడ్డి వెల్లడించారు. కొత్తసంవత్సరంలో యిళ్ళస్థలాలు లేని పేదలందరికీ నివేశన స్థలాలు పంపిణీ చేయటానికి కార్యక్రమం రూపొందించబడిందని ఆయన చెప్పారు.

యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్తల సంఘం సభ్యుడు శ్రీ పి.ధర్మారెడ్డి ప్రధానమంత్రి 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని గురించి వివరించారు.

తాలూకా ప్రజాసంబంధాల ఉద్యోగి శ్రీ ఆర్. వి. నారాయణరెడ్డి పటాన్లాడుతూ దేశంలో కుండా చేయటం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే నిమిత్తం అత్యవసర పరిస్థితి ప్రకటించబడిందని విశదీకరించారు. బలహీన వర్గాల ఉద్ధరణకు ఉద్దేశించబడిన ఋణాలను సద్వినియోగ పరచవలసినదిగా కోరారు.

భువనగిరి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఆర్. లక్ష్మీకాంతరెడ్డి, భువనగిరి సహకార మార్కెట్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ లక్ష్మీనారాయణ గూడా మాట్లాడారు.

21 మంది కరీంనగర్ జిల్లా టీచర్లకు సన్మానం

మంథెన, (కరీంనగర్ జిల్లా), డిసెంబరు 30 ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జాతి నిర్మాతలుగా గుర్తించి సన్మానించిన 500 మంది అధ్యాపకులలో కరీంనగర్ జిల్లాకు చెందిన 21 మంది అధ్యాపకులకు జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లాపరిషత్ కార్యదర్శి అధ్యక్షతలో యిటీవల సత్కారం జరిగింది.

కరీంనగర్ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేయబడిన యీ సన్మాన సభకు శాసనమండలి సభ్యుడు శ్రీ గోపాలరావు అధ్యక్షత వహించారు.

సన్మానితులలో మంథెన పంచాయతీ సమితిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కమాన్‌పురం) ప్రధాన అధ్యాపకులు శ్రీ కె. గోపాలకృష్ణ రావు, సహాయ అధ్యాపకులు ఎం. బుగ్గారెడ్డి, యు. పి. ఎస్. పేరపల్లినుండి తెలుగు పండితుడు శ్రీ ఆర్. మురళి వున్నారు.

సిద్ధిపేటలో అఖిల ఆంధ్ర సాధుపరిషత్ మహాసభలు

సిద్ధిపేట(మెదక్ జిల్లా), డిసెంబరు 30: అఖిల ఆంధ్ర సాధుపరిషత్తు ఏకాదశ వార్షిక మహాసభలు జనవరి 2, 3, 4 తేదీలలో పరిషత్తు అధ్యక్షులు శ్రీ రామకృష్ణానంద స్వాముల వారి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా సిద్ధిపేటలోని శరభేశ్వరాలయ ప్రాంగణంలో జరుగుతాయని సిద్ధిపేట సహజానంద గీతా సమాజం అధ్యక్షుడు శ్రీ రేకా అంజయ్య శెట్టి తెలుపుతున్నారు. ప్రతిరోజు శంఖారావము, సుప్రభాతము, గీతా ఉపనిషత్ సామూహిక పారాయణము, వైదవూజ హోమము వుంటాయి.

ఇప్పుడు సగంఖర్చుతోనే తళతళలాడే తెలుపు స్వేస్టిక్
సరికొత్త ఉత్పత్తి పౌడర్

అట్టెర వైశిలర్ గల కొత్త స్వస్తిక్ డిటర్జెంట్ ఉతికే పౌడర్ మీ బట్టలను తెల్లగానూ, పరిశుభ్రంగానూ ఊపొందిస్తుంది. అతిక్ దరలో లభించే వాస్యమైన డిటర్జెంట్ వాషింగ్ పౌడర్ల పలెనే, అది నీటిలో త్వరగా కరిగేందుకు వీలుగా 'స్వీ ఫ్రయిడ్' చేయబడింది. దీనితో బట్టలను ఉతికితే అది తెల్లగా తళతళలాడుతూ ఉంటాయి, అది అన్ని రకాల నూలుబట్టలను, టెరీస్ మరియు నైలాన్స్ మరియు మిశ్రిత దుస్తులను ఉతికేందుకు మిక్కిలి అనువైనది. అంతేకాదు, ప్రతి ఒక కి. గ్రా. ప్యాక్ పైనా మీకు రూ. 6/- ఆదా చేస్తారు. 1 కి. గ్రా., ½ కి.గ్రా. పాలిప్యాక్‌లో లభిస్తుంది.

ధర తక్కువలో తక్కువ, ఉతుకుతుంది ఎంతో చక్కగ.

Shilpi-DM 9/75 (e)

గరిష్ట చిల్లర ధర: 1000 గ్రాములు రు. 7–16 (స్థానిక పన్నులు అదనం)

మీరు ఎదురుచూస్తున్న బూజు నాశకమందు!

డాయ్‌ఫోలాటాన్ 'సతత' చర్యగలిగి దీర్ఘకాల ముండగల రక్షణనిస్తుంది.

- జీవసంబంధమై, పాదరస రహితమై 'సతతము' నిల్వ ఉండె చర్య గల్గినది.
- విస్తృత-చర్య గల్గినది— 100% పైగా బూజు సంబంధమైన తెగుళ్ళను అదుపులో పెడుతుంది.
- దగుబడిని అధికం చేసేందుకు తోడ్పడుతుంది మరియు పండు యొక్క రంగును పెంచుతుంది.
- విత్తనాలపై వేయవచ్చును. ఎకరానికి అయ్యే ఖర్చు తగ్గిస్తుంది.

వివరాలకు ఈక్రింది అడ్రసుకు వ్రాయండి:
రాల్లీస్ ఇండియా లిమిటెడ్
ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్,
320, లింగిచెట్టి స్ట్రీట్, మద్రాసు 600 001.



DIFOLATAN® is the Registered Trade Mark of Chevron Chemical Company, San Francisco, California, U.S.A., for a sulphenimide fungicide.

OBM-3132 R TEL

బ్రాంచీలు

10-50-23, రాక్ హిల్
విశాఖపట్నం-530003
ఫోన్: 5092

5-1-38, రాష్ట్రపతి రోడ్,
సికింద్రాబాద్-500003
ఫోన్: 73227

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radhakrishna, Phones 36992, 35867.